K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9685824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 195, పేజీలు - 09
శుక్రవారం, అక్టోబర్ 13, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## కాంగ్రెస్‌కు దిక్కేది.?



### - నడిపించే నేత ఏరి.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ఈ పేరు వింటేనే కలహాలు, కయ్యాలు, కూటములు, కుంపట్లు గుర్తొస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో దివంగత సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి తర్వాత ఆ పార్టీలో అంతటి చరిష్మా, పార్టీపై పట్టు ఉన్న నాయకుడు కరువయ్యాడు. దీంతో 2014 తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. తెలంగాణలో కాస్తో కూస్తో పార్టీ ఉనికిలో ఉన్నా ఏపీలో దాదాపు కనుమరుగయ్యే పరిస్థితి. ఇక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉంటున్న కాంగ్రెస్ ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి అధికారం దక్కించుకోవాలని ఆరాటపడుతున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో తెలంగాణలోనూ

6లో ▶

## కోర్టు ద్వారా బిడ్డను చంపాలనుకుంటున్నారా.?

### - అబార్షన్ పిటిషన్‌పై సీజేఐ ఘాటు వ్యాఖ్యలు

- మూడోసారి గర్భం దాల్చిన 27 ఏళ్ల వివాహిత
- అబార్షన్‌కు అనుమతి కోరుతూ పిటిషన్
- కడుపులో బిడ్డను చంపేయమని వైద్యులకు చెప్పాలా.?
- ద్విసభ్య ధర్మాసనం భిన్నమైన తీర్పు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వైద్యపరంగా అబార్షన్‌కు అనుమతి కోరుతూ 26 వారాల గర్భిణి దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆమె పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కోర్టు ఉత్తర్వుల ద్వారా బిడ్డను చంపేందుకు అనుమతి కోరుతున్నారా? అని ప్రశ్నించింది. బతికే అవకాశాలు ఎక్కువగా ఉన్న పిండాన్ని తాము చంపలేమని స్పష్టం చేసింది. అప్పటికే ఇద్దరు పిల్లలున్న ఓ వివాహిత మూడోసారి గర్భం దాల్చింది. మూడో బిడ్డను కనలేనని, అబార్షన్‌కు అనుమతించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గత కాన్పుల తర్వాత నుంచి తాను కుంగుబాటుకు గురయ్యానని, మానసికంగా, ఆర్థికంగా బలహీనంగా ఉన్న తాను మూడో బిడ్డను కని పెంచే పరిస్థితుల్లో లేనని ఆమె కోర్టుకు వివరించింది. ఈ పిటిషన్‌పై ముందు విచారణ జరిపిన సుప్రీంకోర్టు ద్విసభ్య

6లో ▶

## చంద్రబాబుకు అస్వస్థత

- హుటాహుటిన జైలుకు చేరుకున్న వైద్యబృందం
- చర్మ సంబంధిత అస్వస్థతకు లోనైనట్లు సమాచారం



రాజమండ్రి (ప్రశ్న న్యూస్) స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో భాగంగా రాజమండ్రి సెంట్రల్ జైలులో జ్యూడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఏపీ మాజీ సీఎం చంద్రబాబు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అయితే గత వారం రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో డీహైడ్రేషన్‌కు లోనైన చంద్రబాబు అస్వస్థతకు గురవగా వైద్యులు పరీక్షించి ఆందోళన చెందాల్సిన

6లో ▶

## అసెంబ్లీ స్థానాలకు కొత్త ఇంఛార్జిల నియామకం

### - 54 మందితో లిస్టు విడుదల చేసిన బీఆర్ఎస్.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే నెలాఖరులో జరగనున్నందున బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం ప్రచారం విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఇందుకోసం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంఛార్జిలను నియమించింది. ప్రస్తుతానికి 54 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించారు. కొత్తగా నియమితులు అయిన వీరందరితో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు సానుకూల వాతావరణం ఉందని అన్నారు. కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పదేళ్ల అభివృద్ధిని ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజల్ని ఓట్లు అడగాలని సూచించారు. విపక్షాలకు ఎన్నికలు కేవలం హామీలు ఇచ్చే వేదికలు మాత్రమే అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లాలని, వారితో మమేకం కావాలని ఆదేశించారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకొని ప్రచారం నిర్వహించాలని హరీశ్‌రావు అన్నారు. పకడ్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారం నిర్వహించి, బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతం కంటే అత్యధిక స్థానాలను గెలిచేందుకు కృషి చేయాలన్నారు.

**- 54 అసెంబ్లీ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిలు వీళ్లే**

బోధన్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, నిజామాబాద్ అర్బన్ - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, గజ్వేల్ -మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, చైర్మన్ ప్రతాప్ రెడ్డి,

6లో ▶

## ప్యాకేజీ స్టార్, అభిమానుల ఓట్లను హోల్‌సేల్‌గా అమ్మేస్తాడు

### - పవన్‌పై సీఎం జగన్ ఫైర్

- సామర్లకోటలో పర్యటించిన సీఎం జగన్
- జగనన్న కాలనీల్లో ఇళ్లు ప్రారంభం
- అనంతరం సభలో బాబు, పవన్‌పై ఫైర్



కాకినాడ (ప్రశ్న న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. కాకినాడ జిల్లా సామర్లకోటలో గురువారం జగనన్న కాలనీలో ఇళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సీఎం పాల్గొన్నారు. రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చామని రాష్ట్రవ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని కడుతున్నవి ఇళ్లు కాదు ఊళ్లు అన్నారు. రాష్ట్రంలో

6లో ▶

## విలీనంపై తేల్చేసిన షర్మిల



- ఎన్నికల్లో ఒంటరిగా పోటీకి వైఎస్ఆర్‌టీపీ
- రెండు స్థానాల నుంచి షర్మిల పోటీ
- బరిలో విజయమ్మ, బ్రదర్ అనిల్ కూడా

6లో ▶

## స్కిల్ కేసు వెనుక ఏదో జరుగుతోంది

- తన తల్లి ఐటీ రిటర్నులు సీఐడీ చేతికి ఎలా వచ్చాయన్న లోకేశ్
- గత పది రోజులుగా కేసు గురించి వైసీపీ మాట్లాడడంలేదని వెల్లడి
- అక్రమ కేసుపై వైసీపీ క్యాడర్ లోనే అనుమానం ఉందంటూ వ్యాఖ్యలు



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్కిల్ కేసు, అమిత్ షాతో భేటీ, తదితర అంశాలపై

6లో ▶

## హమాస్ దాడులు ఉగ్ర చర్యే

### - పాలస్తీనా స్వతంత్రపై భారత్ కీలక ప్రకటన



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల నేపథ్యంలో భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందడాన్ని భారత్ సమర్థిస్తుందని తెలిపింది. అయితే, ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఉగ్రచర్యగా భావిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి భారత్ విధానాన్ని తెలియజేశారు.'ఇజ్రాయెల్-పాలస్తీనా విషయంలో భారత్ వైఖరి చాలా కాలంగా స్థిరంగా ఉంది. ఇజ్రాయెల్‌తో

6లో ▶

## గవర్నర్ స్పీడ్ బ్రేకర్ లాంటివాళ్లు, లేకుంటేనే ప్రమాదాలు

### - ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో తమిళిసై కామెంట్స్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సదరన్ రైజింగ్ సమ్మిట్ 2023లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ గవర్నర్ తమిళిసై కీలకమైన ఉపన్యాసం చేశారు. గవర్నర్ పాత్ర పునర్నిర్మాణం అనే అంశంపై మాట్లాడిన తమిళిసై ప్రజెంట్ ప్రభుత్వంతో జరుగుతున్న వివాదాలను ప్రస్తావించారు. తెలంగాణలో ప్రభుత్వానికి, రాజ్‌భవన్‌కు పెరిగిన దూరం అంశాన్ని కూడా ఆమె గుర్తు చేశారు. గవర్నర్‌ను నాలుగు గోడలకే పరిమితం అయ్యేలా చేయడం సరికాదని వారికి కూడా ప్రజలతో నేరుగా సంబంధాలు ఉండాలని అభిప్రాయపడ్డారు.

**గవర్నర్ రబ్బర్ స్టాంప్ కాలేరు: తమిళిసై**

గవర్నర్‌గా నాలుగు గోడలకు పరిమితపై రబ్బర్ స్టాంపులా

6లో ▶

## రేవంత్, హరీష్ రావు బకరాలు

### - తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజల్లో బీజేపీపై నమ్మకం పెరిగిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, అనుచరులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని ప్రజలు గుర్తించారని, దీంతో బీజేపీపై ప్రజలకు నమ్మకం పెరిగిందని అన్నారు.

బీఆర్ఎస్ బండారాన్ని మోదీ బయట పెట్టారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే పార్టీ బీజేపీ ఒక్కటే అన్నారు. బీజేపీలో అసలైన నాయకులు చేరుతున్నారని అన్నారు. అడ్డా మీది కూలీలకు దాల్ రైస్ కూపన్లు ఇచ్చి బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్నారంటూ ఎద్దేవా చేశారు.

6లో ▶

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

**- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు**







**మంథని (ప్రశ్నన్యూస్) :** మంథని పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీలు వివిధ రకాలైన పూలతో బతుమ్మలను పేర్చి ఆడుకున్నారు. ఉపాధ్యాయినిలు బతుకమ్మకు సంబంధించిన చారిత్రక విషయాలతో పాటు తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ బతుకమ్మ సంబురాలలో పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు...



**తుగ్గలి :** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి "జగనన్న ఆరోగ్య సురక్ష" పథకంను ప్రవేశపెట్టాడని సింగిల్విండో మాజీ డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో అధికారులు ఏర్పాటు చేసిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని ఎంపిటిసి ఆవుల ఆదిలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వైద్యబృందం ప్రజల వద్దకే వచ్చి వైద్యం చేస్తున్నారన్నారు.కర్నూలు నుండి విచ్చేసిన ఆర్థోపెడిక్ వైద్యులు శ్రీకాంత్,జనరల్ సర్జన్ కిరణ్మయి రెడ్డి,కంటివైద్య నిపుణులు హనుమంత్ రెడ్డి,ప్రాంతీయ వైద్యాధికారులు హరిత,ప్రతిమ,మిహనాజ్,డిపియంఓ మరియా దాస్ శిబిరానికి వచ్చినవారికి వైద్య పరీక్షలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆయుష్మాన్ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డును వైద్యులు మరియు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్డు ద్వారా ఐదు లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించుకోవచ్చని వారు తెలియజేశారు.104,వైద్య సిబ్బంది రోగులకు మందులు పంపిణీ చేశారు.ఐసీడియస్ సూపర్వైజర్ అంబికా ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్ ను ఐసిడియస్ సిడిపిఓ సావిత్రి పరిశీలించారు.ఈ కార్యక్రమం లో యంపిడిఓ సావిత్రి,పంచాయతీ కార్యదర్శి గోపాల్,వీఆర్వో కిరణ్,సచివాలయ కన్వీనర్ హనుమంత్ రెడ్డి,వైసిపి నాయకులు సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, యంపిహెచ్ఈఓ బంధయ్య,యంపిహెచ్యస్ గోవిందరాజు,ఫార్మాసిస్ట్ రాజేష్ నాయక్, ఎంఎల్హెచ్పి దర్శిని,హెల్త్ కార్యదర్శి రాధిక, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాటు తుపాకులపై పోలీస్ డేగకన్ను..!

**- నాటు తుపాకులు విక్రయించిన వ్యక్తి అరెస్ట్**
**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ శ్రీనివాస్..**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** నాటు తుపాకులు విక్రయించిన ఓ వ్యక్తిని జూలూరుపాడు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రుగొండ మండలం పోకల గూడెం గ్రామంలో నివాసం ఉంటున్న భూక్యా హరి (46) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని నుంచి ఒక నాటు తుపాకును స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా తుపాకుల విక్రయానికి సంబంధించిన కేసులో హరి నిందితుడిగా ఉన్నాడు గత కొన్ని సంవత్సరాల క్రితం విజయవాడకు చెందిన గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి. నాలుగు నాటు తుపాకులను కొనుగోలు చేసి, ఒక తుపాకీని గతంలో అనగా సుమారు మూడు నెలల క్రితం జూలూరుపాడు మండలం పుల్లుడు తండా గ్రామానికి చెందిన శంకర్ కి 4000 రూపాయలకి అమ్మినాడు. శంకర్ అట్టి తుపాకితో తన భార్య శాంతిని కాల్చినాడు, అట్టి విషయమై శంకరును %జ=.చీ% 66/2023 నందు పోలీసులు రిమాండ్ చేసారు. మరో రెండు తుపాకులను గడ్డి రాములు సూరారం గ్రామం, అను అతనికి మరియు భాగం కన్నయ్యకి 4,000 చొప్పున అమ్మినాడు. మరల బుధవారం రెండు నాటు తుపాకులతో పట్టుబడిన నరసింహారావు గడ్డి రాములు, భాగం కన్నయ్య, మునయా,లకు కూడా ఈ హరి అను అతనే రెండు నాడు తుపాకులను అమ్మినాడు గతంలో అనగా 2018 వ సంవత్సరంలో కూడా అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్నాడని, హరి పై, %జ= చీశీ% 136/2018 లో కేసు నమోదు అయి ఉన్నది. అప్పుడు కూడా హరి జైలు జీవితం గడిపినాడని పత్రికా సమావేశంలో తెలిపినారు. ఈ సమావేశంలో ఎస్సై పురుషోత్తం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యత సమీక్షించిన ఐ.ఆర్.ఎల్. రాష్ట్ర బృందం



**గద్వాల (ప్రశ్న న్యూస్)** క్షయ నియంత్రణలో భాగంగా క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యత లాబ్ టెక్నిషియన్ల పని తీరును పర్యవేక్షించే కార్యక్రమ నేపధ్యంలో రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రానికి చెందిన నలుగురు సభ్యుల బృందం వనపర్తి, గద్వాల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంలో పలు ఆరోగ్య కేంద్రాలలో క్షయ నిర్ధారణ పరీక్షలు లాబ్ టెక్నిషియన్ల పనితీరును పర్యవేక్షించారు. గద్వాల జిల్లాలోని జిల్లాక్షయ నియంత్రణ కేంద్రం లోని సిభినాట్, ట్రూనాట్ పరికరాల పనితీరు పరీక్షల నాణ్యతలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.బిందు భార్గవి.రాధిక ఒక టీమ్ గా ఏర్పడి కొన్ని ఆస్పత్రులను సందర్శించగా రవికుమార్ సంతోజు, ఏ. సుధాకర్ మరోక టీమ్ గా అలంపూర్, ఐజా, ధరూర్ ఆస్పత్రులను సందర్శించి అక్కడ చేస్తున్న క్షయ నిర్ధారణ పరీక్షలను వాటి నాణ్యత, లాబ్ టెక్నిషియన్ల పనితీరును పర్యవేక్షించారు.అలాగే వనపర్తి జిల్లాలోని జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం లోని సిబినాట్, ట్రూనాట్ పరికరాలపై చేస్తున్న క్షయ నిర్ధారణ పరీక్షల నాణ్యత, లాబ్ టెక్నిషియన్ల పనితీరును సమీక్షించారు. అలాగే పానగల్, మద్నాపూర్ అత్మకూర్ ఆస్పత్రులలో జరుగుచున్న క్షయ నిర్ధారణ పరీక్షలను పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేస్తు లాబ్ టెక్నిషియన్లకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లాలో క్షయ విభాగం జిల్లా అధికారి డాక్టర్. సిద్దప్ప, సాధిక్. శ్రీనివాసులు, గురుబసయ్య, రాంగోపాల్, కృష్ణ, మాధవి, గోపాల్. విజయ్. కిరణ్, బిక్షపతి పాల్గోనగా వనపర్తి జిల్లాలో జిల్లా క్షయనియంత్రణధికారి డాక్టర్. జి.సాయినాథ్ రెడ్డి,డాక్టర్. వి.వై.వైష్ణవి, ఏ.ప్రవీన్ కుమార్, పి.రాంచందర్, దాసప్ప తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి: పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే నియోజకవర్గం ఇంకా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్‌లో గురువారం బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. త్వరలో రాష్ట్రంలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, మన స్థానిక ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని డివిజన్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిదిక్, కృష్ణానగర్ అధ్యక్షులు బసిరుద్దీన్, సీనియర్ నాయకులు ఫిరోజ్, మధుమోహన్, సురేష్, రెహ్మాన్, రవి కుమార్, అరుణ, షహనాజ్ బేగం, అర్షియా, నగేష్, రాణి, కాసిం భి, సరస్వతి, లావణ్య, బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

# ఎస్సై పురుషోత్తం..!



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని జూలూరుపాడు సబ్ఇన్స్పెక్టర్ పురుషోత్తం ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాలు గురించి అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని, అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్స్ అప్ గ్రూప్స్ మెయింటైన్ చేస్తున్న అడ్మిన్ లే బాధ్యత వహించాలని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై కానీ తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేసినా, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టా గ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తప్పుడు, విద్వేష కర పోస్టులు చేస్తే తగిన చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్ట్ ల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

## పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌళిక సదుపాయాలు కల్పించాలి

**- అదనపు కలెక్టర్,డిప్యూటి ఎన్నికల అధికారిణి బి.ఎస్. లత**

**జగిత్యాల** పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్, డిప్యూటి ఎన్నికల అధికారిణి బి.ఎస్. లత అన్నారు.గురువారం రోజున ఐడీవోసీ లోని తన చాంబర్ నుండి ఆర్డీవోలు, పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తహాశీల్దార్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ లో జరుగనున్న శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లోని పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ర్యాంపులు, రేలింగ్స్, ఫర్నిచర్ వంటి సౌకర్యాలపై ఆయా మండల తహాశీల్దార్లతో సమీక్షిస్తూ, పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండే విధంగా ఆయా ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగులకు ర్యాంపుల ఏర్పాట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో గల పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా వివరాలను పరిశీలించి స్విచ్ బోర్డ్ లను, ఫ్యాన్లు నడిచే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని, లేని యెడల అవసరమైన మరమ్మతులు చేయించాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లోని మరుగు దొడ్లు లేని పోలింగ్ కేంద్రాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్మాణాలు చేపట్టాలని పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికలను సజావుగా,ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మండల తహాశీల్దార్లు పోలింగ్ కేంద్రాలలోని వసతులను పరిశీలించాలని సూచించారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఆయా ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు.ఈ జూమ్ కాన్ఫరెన్సులో ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్ ,వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు,జిల్లా అధికారులు,తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వేములను పరమార్శించిన మంత్రి పట్నం

**హైదరాబాద్** మాతృ వియోగానికి గురైన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు ఽ గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ప్రశాంత్ రెడ్డి తల్లి వేముల మంజులమ్మ హఠాత్ మరణానికి గురైన సమాచారం తెలుసుకున్న మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వెంటనే ఆస్పత్రిలో మంజులమ్మ భౌతిక కాయానికి సందర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఆమె ఆత్మకు బలవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## శ్రీశైల దేవస్థానంలో దసరా మహోత్సవాలు



**శ్రీశైలం** ప్రముఖ పుణ్యక్షేత్ర శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో దసరా మహోత్సవాల గురించి శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి తెలియజేశారు శ్రీశైల దేవస్థానంలో 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు దసరా మహోత్సవాలు విజయవంతం చేయాలంటూ శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు మీడియా మిత్రులకు తెలిపారు ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి అష్టాదశ మహాశక్తులతో ఒకరైన శ్రీ భ్రమరాంబికా దేవి వారికి నిలయమైన శ్రీశైల మహా క్షేత్రం భూ మండలానికి నాభిస్తానమని పురాణాలు చెబుతున్నాయి ఈ మహా క్షేత్రంలో 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు దసరా మహోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించబడునున్నాయి ఈ సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష అర్చనలు రుద్రయాగం చండీయాగం జపపారాయణులు అమ్మవారి ఉత్సవ మూర్తికి నవదుర్గ అలంకారములు స్వామి అమ్మవార్లకు వివిధ మహాసేవలు ఏర్పాటు చేయబడ్డాయి

## శ్రీశైల మల్లన్న ఉభయ దేవాలయాల హుండీల లెక్కింపు





**శ్రీశైలం** అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి ఉభయ దేవాలయాలలో హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,17,50,290/- నగదు రాబడిగా లభించింది. కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 28 రోజులలో 14 నుండి 11 వరకు సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 187 గ్రాముల 300 మిల్లీ గ్రాముల బంగారు, 6 కేజీల 340 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 243 యుఎస్ఎస్ఐ డాలర్లు. 450 - ఆస్ట్రేలియా డాలర్లు, 40 కెనడా డాలర్లు. 15 - యూఏఈ దిర్హామ్స్, 6- సింగపూర్ డాలర్లు, 5- యూరోస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపు లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది మరియు శివసేవకులు పాల్గొన్నారు

## డబుల్ డెక్కర్ బస్ ప్రారంభం

**- జెండా ఊపి ప్రారంభించిన టిటిడి ఛైర్మన్, మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు**



**తిరుపతి** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డబుల్ డెక్కర్ బస్సును టిటిడి ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, అభినయ రెడ్డి లు గురువారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఎస్.పి.జే.ఎన్.ఎం. క్రీడా మైదానంలో ఈ బస్ ను ప్రారంభించారు. అక్కడ నుండి జ్యోతి థియేటర్ కూడలి, టౌన్ క్లబ్, ఎస్వీ యూనివర్సిటీ వరకు వెళ్లి అక్కడ నుండి టౌన్ క్లబ్ కూడలి మీదుగా అలిపిరి కూడలి, కపిలతీర్థం కూడలి వరకు వెళ్ళి శ్రీనివాస సేతు మీదుగా మామిడి కాయల మంది వరకు, అక్కడ నుండి తిరిగి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయం వరకు ఈ బస్ లో టిటిడి ఛైర్మన్, మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు ప్రయాణించారు. అనంతరం గంగమ్మ ను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా ఈ డబుల్ డెక్కర్ బస్ ను తిరుపతిలో ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. తిరుపతి నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నదని, కౌన్సిల్ ఆమోదంతో ఈ బస్ ను నగరపాలక సంస్థ కొనుగోలు చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి అందాలను వీక్షించేందుకు వీలుగా ఈ డబుల్ డెక్కర్ బస్ ను ఏర్పాటు చేశామని అన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ బస్ నాలుగు మార్గాల్లో నడపనున్నామని అన్నారు. ఈ ఎలక్ట్రిక్ ఏ.సి. బస్ నిర్వహణను పరీక్షించిన తరువాత మరో నాలుగు బస్సులను అందుబాటులోనికి తెస్తామని అన్నారు. ఈ బస్ లో ప్రయానించండం కొత్త అనుభూతిని కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పాలన అంతానికి అవకాశం ఇవ్వండి

## పటాన్ చెరు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి





పటాన్ చెరు ( ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు ఆశయాలతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారాన్ని ఇస్తే అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ రాక్షస పాలన కొనసాగిస్తున్న అవినీతిపరులను తరిమికొట్టె అవకాశాన్ని ఈ ఎన్నికల్లో తనకు ఇవ్వాలని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపూరి, భరత్ నగర్, ఎస్ ఎల్ ఎన్ హెూమ్స్, నల్లూరి హైట్స్, మల్లారెడ్డి కాలనీ లలో కాలనీ వాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్య అంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు,ఆకాంక్షలను వమ్ము చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిస్తున్నాడని, అవినీతి అక్రమాలలో కూరుకుపోయిన బీఆర్ఎస్ పాలనకు కాలం చెల్లిందన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని రాష్ట్రమంతా కాంగ్రెస్ హవా నడుస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందన్నారు. ఈ ఆరు గ్యారెంటీలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని తెలిపారు. కాలనీలలో ప్రజల నుంచి లభిస్తున్న ప్రేమాభిమానాలు, సహకారం మరచిపోలేనిదన్నారు. 2013 ఎన్నికల్లో అమీన్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉమ్మడి రాష్ట్రంలోనే రికార్డు మెజారిటీతో గెలిపించినా తీరును ఈ ఎమ్మెల్యే ఎన్నికలలో మీరంతా మరొకసారి రిపీట్ చేయాలని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజానీకం ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నిరంతరం ప్రజల పక్షాన నిలబడి నిబద్ధతతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవ చేసుకుంటానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా రాణి, మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీలు రమేష్ యాదవ్, ఎండి సలీమ్, మహేష్ లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రంలో అక్టోబరు 15 నుండి 24 వరకు దసరా మహెూత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి





శ్రీశైలం (ప్రశ్న న్యూస్) ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్ తదితరులు కర్నూలు జిల్లా కలెక్టర్ జి. సృజన, కర్నూలు జిల్లా న్యాయమూర్తి ఎన్. శ్రీనివాసరావు, కర్నూలు రేంజ్ డి ఐజి ఎస్. సెంథిల్ కుమార్, కర్నూలు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. కృష్ణకాంత్, ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి తేజసాయి, ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు వార్లను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# డబుల్ బెడ్‌రూం ఇళ్లు రాలేదని మనస్తాపం

**ప్రగతిభవన్ ముందు ఆత్మహత్యకు దంపతుల విఫలయత్నం**

**వెంటనే గమనించి వారించిన అక్కడి పోలీసులు**

**ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని ఆవేదన**







కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ప్రభుత్వం మంజూరు చేస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు తమకు రాలేదని తీవ్ర మనస్తాపం చెందిన మహేందర్ తన భార్య ఇద్దరూ కలిసి గురువారం ప్రగతిభవన్ ముందు ఒక్కసారిగా ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే గమనించిన అక్కడి పోలీసులు వారిని బలవంతంగా వారించి ప్రమాదాన్ని నివారించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం బాధిత మహేందర్ దంపతులు మాట్లాడుతూ తాము కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్‌లోని ప్రగతినగర్‌లో గత కొన్నేళ్లుగా నివాసముంటున్నామని, తమకు ఇప్పటి వరకు ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని, కేవలం మాకు ఉండటానికి ఇళ్లు మాత్రమే కావాలని అడుగుతున్నామని ప్రాధేయపడ్డారు. ఇటీవల తమకు డబుల్ బెడ్‌రూం మంజూరైందని కలెక్టర్ కార్యాలయం నుండి ఫోన్ రావడం జరిగిందని, దీనిపై అక్కడికి వెళ్తే అధికారులు తిరిగి నిర్లక్ష్యంగా వ్యవహరించి తమకు కేటాయించలేదని చెబుతున్నారని తెలిపారు.

కొందరికి ఇళ్లు ఉన్నా గానీ మళ్లీ డబుల్ బెడ్‌రూంలు వారికే కేటాయిస్తున్నారని, ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి తమ బాధను తెలిపినా వినకపోగా దురుసుగా మాట్లాడారని మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేది లేక తాము సీఎం కేసీఆర్‌ను కలిసి తమ గోడును విన్నవించుకునేందుకు ప్రగతిభవన్‌కు వచ్చామని, తీరా లోనికి తమను అనుమతించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డామని బోరున విలపిస్తూ తెలిపారు. పోలీసులు వారికి నచ్చజెప్పి అక్కడి నుండి పంపించారు. ఏది ఏమైనా భవిష్యత్‌లో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఇలాంటి అర్హతగల నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయిస్తే ఎంతో మేలు చేసినట్లవుతుందని స్థానికులు కోరుకుంటున్నారు.

## శ్రీశైల క్షేత్రం లో గో సంరక్షణ పథకానికి కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ పథకానికి,గుంటూరు వాస్తవ్యులు బండారు సురేష్ 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు టీ. హిమబిందు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

## ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజయానికి కృషిచేస్తా

**- మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి**



కాప్రా(ప్రశ్న న్యూస్)ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజూరి పావని మణిపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు ,కార్యకర్తలతో తన నివాసంలో సమావేశంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మద్దతు ప్రకటించారు. ప్రస్తుత ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని, ఆయనతో పాటు నేను కూడా పార్టీ మారుతున్నానని ప్రచారం చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేసారు.గత నాలుగు రోజులుగా స్థానికంగా లేకపోవడం వల్లే విషయం ఆలస్యంగా తనకు తెలిసిందని ఏది ఏమైనప్పటికీ మేము మొదటి నుండి కూడా బీఆర్ఎస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్నామని, పార్టీని వీడే ప్రసక్తే లేదని పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వెంటే ఉంటామని మా శక్తివంచన లేకుండా కృషి చేసి గెలిపించుకుంటామని, కలిసి నడుస్తామని రేపటినుండి ప్రచారంలో కూడా పాల్గొంటూ అన్ని కార్యక్రమాల్లో ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ సంబరాలు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం కేంద్రంలో గల కే జీ వి బి పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రసూల్ బి ఐసిడిసి పిడి నిజామాబాద్ బాల్య వివాహాల నిషేధించటం గురించి జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళల హక్కులు పరిరక్షించాలని అంటే పుట్టనీయాలి, పెరగనివ్వాలి, అయితే పిల్లవాడిని ప్రవేట్ స్కూల్లో, అమ్మాయిని ప్రభుత్వ స్కూల్లో చదివిస్తూ తేడాగా చూడద్దని ఇద్దరూ సమానమే సమానంగా చూడాలి అమ్మాయిని కూడా చదివిపియాలని కోరారు పుట్టిన పాపాయి, అబ్బాయి



అహల్లాదకరమైన వాతావరణంలో పెరగాలని అంగన్వాడిని ఏర్పాటు చేసి ప్రభుత్వం అందరికీ పౌష్టిక ఆహారాలు అందేలాగా చూస్తున్నారు.కాబట్టి ఇల్లును మెయింటైన్ చేసి రక్షించేది ఆడవారే కాబట్టి తప్పు అనుకోకుండా ఇప్పుడు మహిళలు చాలా ముందుకు వెళ్లారు అంతరిక్షంలో కూడా వెళ్లారు దానిమీద మీరు మంచి గా చదువుకొని పెద్ద స్థాయిలో ఉంటే మనము హాయిగా మన వాళ్ళందరూ బతుకుతారని అని అన్నారు. ఆడపిల్ల పెళ్లి 18 సంవత్సరాల తర్వాతనే ఆలోచించాలి అంతవరకు మంచి చదువు ఈ విషయము దేశ ప్రధానమంత్రి భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ఉన్నది దాంట్లో భాగస్వామ్యం ఉన్నత స్థాయిలో చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్కే రసూల్ బి సి డి పి ఓ స్వర్ణలత, ఎంఎస్కే స్వప్న కవిత సూపర్వైజర్ బుజ్జి, సరిత భాగ్యలక్ష్మి, రాధా, లక్ష్మి ,వరలక్ష్మి కవిత సునీత ,సునీత కేజీబీవీ ప్రిన్సిపల్ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు కేజీవీబీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ కుటుంబాన్ని పరామర్శించిన హరీష్‌రెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం ఇళ్లు తమకు రాలేదని మనస్తాపం చెంది ప్రగతిభవన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహేందర్ కుటుంబాన్ని గురువారం మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప కాలనీలోని వారి నివాసం వద్ద పరామర్శించారు. మహేందర్‌ను, కుటుంబ సభ్యులకు హరీష్‌రెడ్డి నచ్చజెప్పి ఓదార్చారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అరాచక పాలన కొనసాగిస్తుందని, అసలైన నిరుపేదలను గుర్తించడం లేదని, త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి నరేంద్ర చౌదరి, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆరాధనే బతుకమ్మ పండగా



మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే బతుకమ్మ పండగ మహిళలకు ఒక ప్రత్యేక పూల పండుగ అని బి.రామ్మోహన్ అన్నారు. దసరా సెలవులు ప్రారంభమవుచున్న నేపధ్యంలో గురువారం నాడు కోయిలకొండ మండల పరిధి లోని సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధ్యార్థినిలతో బతికమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.రామ్మోహన్ మాట్లాడుచు బతుకమ్మ పండగ అంటే ప్రకృతిని ఆరాధించే పూల పండగని అన్నారు. గౌరీ దేవి యొక్క అందం శాశ్వతమైన కీర్తికి ప్రతీక – స్త్రీత్వం యొక్క అంతిమ పోషకురాలని, బతుకమ్మ పండుగను ఆశ్వీయుజ మాసంలో తొమ్మిది రోజులు జరుపుకుంటారని తెలిపారు. భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య నాడు బతుకమ్మ ప్రారంభమై అష్టమి (9) వ రోజున సద్దుల బతుకమ్మ వేడుకతో ముగుస్తుందని తెలిపారు, భారతదేశం లోని మిగిలిన ప్రాంతాల్లో దుర్గా అష్టమిగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు.యాదృచ్ఛికంగా, బతుకమ్మ 9 రోజుల శరద్ నవరాత్రి పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్, సత్యనారాయణ, వెంకట్రాముడు. చంద్రప్రకాష్ రెడ్డి, జగదీష్ రెడ్డి, మల్లీకార్జున్, నాగరాజు, మంగమ్మ తదితరులు పాల్గోన్నారు.క్రిష్టియన్ పల్లిలోమహబూబ్ నగర్ సమీపంలోని క్రిష్టియన్ పల్లి గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాలలో బతుకమ్మ పండగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న పాఠశాల ఉపాద్యాయురాలు పద్మశ్రీ, మాధవి తదితరులు పాల్గోని పాల్గోన్నారు.

## వికలాంగుడికి ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ అందజేసిన సొంటిరెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) గోవిందరాజు అనే వికలాంగుడికి గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్.పి.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను బహుమతిగా అందజేశారు. బుధవారం తన తనయుడు ప్రీతం రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆయన తండ్రి రమణారెడ్డితో కలిసి సెక్యూరిటీ గార్డుగా పనిచేసే గోవిందరాజుకు ట్రై సైకిల్‌ను అందజేశారు. వికలాంగులకు తనకు తోచిన విధంగా ఎల్లప్పుడూ సహాయం చేస్తానని సొంటిరెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోవిందరాజు సొంటిరెడ్డి పున్నారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టీడీపీ

**గూడూరు** గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి టిడిపి శ్రేణులపై తప్పుడు కేసులు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేయడం ద్వారా టిడిపిని బలహీనపరచాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు . స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేయడం తప్పు అని తెలియజేసే విధంగా పూర్తి వివరాలను శుక్రవారం నుండి టీడీపీ శ్రేణులు ప్రజాక్షేత్రంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు . వైసిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు ఆరు లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేశారని ఆరోపించారని వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న కూడా కనీసం 60 రూపాయల అవినీతి కూడా బయట పెట్టలేకపోయారని ఎద్దేవా చేశారు . స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఎటువంటి అవినీతి జరగలేదని నిరూపించేందుకు గూడూరు పట్టణ పరిధిలో ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాలలో సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో స్టేట్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు వెంకటేశ్వరరాజు శివకుమార్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు .

## పీపుల్స్ మేనిఫెస్టు తయారు చేసి పవన్ కు ఇస్తాం

**విజయవాడ** ప్రతి రాజకీయ పార్టీలు మేనిఫెస్టో కమిటీ వేసి ఒక గదిలో కూర్చుని మేనిఫెస్టో తయారు చేస్తారు. జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టో ఆ విధంగా ఉండకుండా ప్రజల ఆమోదయోగ్యంగా ఉండే పీపుల్స్ మేనిఫెస్టో గా తయారు చేసి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు అందిస్తామని దానిని ఉమ్మడి మేనిఫెస్టోలో ఉండేలా చూడాలని పవన్ కళ్యాణ్ కోరతమని మాజీ మంత్రి చేగొండి హరి రామ జోగయ్య కాపు సంక్షేమ శాఖ ప్రజాభిప్రాయ సేకరణకు పిలుపునిచ్చారు. జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రవేశపెట్టే ముందే పీపుల్ మేనిఫెస్టోగా ప్రజలు ఏమి కోరుకుంటున్నారు. సంక్షేమం అభివృద్ధి ఏం కోరుకుంటున్నారని కాపు సంక్షేమ సేన తరపున ప్రజల నుండి సలహాలు సూచనలు తీసుకుంటామంటూ జోగయ్య పిలుపునిచ్చారు. అలా ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను సేకరించి ఒక కమిటీని నియమించడం జరిగిందని ఇప్పటికే ఆ కమిటీతో చర్చించి తదుపరి పీపుల్స్ మేనిఫెస్టోను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు అందించి ఈ మేనిఫెస్టోలోని అంశాలు జనసేన టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపరిచేలా చూడాలని కోరుతామని జోగయ్య అన్నారు సంవత్సరానికి 15000 ఉచితంగా ఇవ్వటం వల్ల లబ్ది పొందే వారికి కూడా దానివల్ల పెద్దగా కలిగే ప్రయోజనం ఏమి ఉండదు అలాగే ప్రభుత్వానికి కలిసి వచ్చేది ఏమి ఉండదని సంక్షేమ పథకాలు ఇచ్చిన అవి ప్రభుత్వానికి ప్రజలకు మేలు జరిగే విధంగా ఉండాలంటూ విద్యా ఉపాధి ఆరోగ్యం వివాహం ఇలా జీవిత బీమా లాంటి పలు అంశాలను జోగయ్య పీపుల్స్ మేనిఫెస్టోలో పొందుపరిచామన్నారు.

## భద్రతా నియమాలను తప్పక పాటించాలి

**కాకినాడ** రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తు.చ.తప్పక పాటించాలని కాకినాడ డిఎస్పి పి.మురళీకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేసారు. కాకినాడ జగన్నాధపురం వంతెన మీద రాత్రి డిఎస్పి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ద్విచక్ర వాహనాలను ఆపి రికార్డులు సవ్యంగా ఉన్నది లేనిది పరిశీలిం చారు. అలాగే డంక్ ఉ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి, తాగి వాహనాలు నడుపుతున్న వారికి బ్రీతింగ్ ఎనలైజర్ ద్వారా టెస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా ఇద్దరిపై డ్రంక్ ఉ డ్రైవ్ కేసులు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేసారు. ఈ సందర్భంగా కాకినాడ డిఎస్పి పి.మురళీకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలిసు అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ నేతలు విడుదల

**మదనపల్లె** అక్రమ కేసులు, అరెస్టులు, జైళ్లు ప్రజా ఉద్యమాన్ని భయపెట్టలేవని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి స్పష్టం చేశారు. నేడు మదనపల్లె సబ్ జైలు నుంచి విడుదలైన టిడిపి నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ కు జనసేన, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొమ్మలపాటి యశ్వశ్విరాజ్, జునైద్ అక్బరీ, ఆర్.జె.వెంకటేష్, ఎస్.ఏ.మస్తాన్, సుధాకర్, నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగళ్లు, పుంగనూరు ప్రాంతాల్లో జరిగిన అల్లర్లకు సంబంధించి కేవలం టిడిపి నాయకుల పై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. వారే తమపై దాడి చేస్తే పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా తమ పైనే కేసులు పెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. రానున్నది జనసేన, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని ఇందుకు తగిన సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను

# పరిశీలించిన జిల్లా పత్యేక అధికారి

**మదనపల్లె** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పడుతోందని, ఆరోగ్యశ్రీని ఎంతో బలవపేతం చేసిందని అన్నమయ్య జిల్లా ప్రత్యేక అధికారి అహ్మద్ బాబు తెలిపారు. నేడు మదనపల్లె అర్బన్, రూరల్ ప్రాంతాల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీష, మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా, ఆర్డిఓ మురళి, డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మి, మదనపల్లి స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దారు మహబూబ్ చాంద్, ఎంపీడీవో విజయభాస్కర్, సిడిపిఓ సుజాత, డాక్టర్లు, ఆరోగ్య మిత్రలు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అహ్మద్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ప్రభుత్వ, రెఫరల్ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు జరిగిన అనంతరం ఆరోగ్యమిత్ర, ఏఎన్ఎం, ఆశ, పిహెచ్సి డాక్టరు అందరూ సమన్వయంతో సదరు పేషెంట్ కు ఫాలోఅప్ ట్రీట్మెంటును తప్పని సరిగా అందజేయాలన్నారు. ఫాలో అప్ చికిత్సకు కూడా ఆరోగ్యశ్రీలో ప్యాకేజెస్ ఉన్నాయని, ఇందుకు తగిన మార్గదర్శకాలు ఉన్నాయని, ఈ విషయాలపై ఆరోగ్యమిత్ర, ఏఎన్ఎంలు, వాలంటీర్లు అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తోందని, వీటిని మొక్కుబడి క్యాంపు లాగా భావించరాదని చెప్పారు.

## పెయిడ్ న్యూస్‌లపై గట్టి నిఘా

శాసన సభ ఎన్నికనేపథ్యంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలకు సంబంధించి అడ్వర్టైజ్‌మెంట్‌లు, ప్రింట్ , ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, ఆడియో విడియో డిస్ ప్లే , సినిమా థియేటర్లు. రేడియో ఛానల్ లో బల్కు ఎస్ఎంఎస్ సెబ్ సైట్ లో లప్రసారం చేసే వీడియో అడ్వర్టైజ్‌మెంట్‌లతో పాటుగా వాల్ రైటింగ్ డిస్ప్లే వాహనాలు ముందస్తుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నుండిఅనుమతి పొందాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రో స్ స్పష్టం చేశారు. ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి, తీసుకోవాల్సి ఉంటుందన్నారు.వివిధ వార్త పత్రికలు,ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాలలో వచ్చే పెయిడ్ న్యూస్ గుర్తింపుకు ప్రత్యేకంగా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి)ని జి హెచ్ ఏం సి ప్రధాన కార్యాలయంలో సి పి అర్ ఓ సెక్షన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. జిల్లా ఎన్నికల అధికారి చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటి డైరెక్టర్, సీనియర్ జర్నలిస్ట్, జీహెచ్ఎంసీ సీపీఆర్ఓ లను ఈ కమిటీలో హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ ను నియమించినట్లు రోనాల్డ్ రో స్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏవైనా మీడియా అతిక్రమణలు జరిగితే ఈ కమిటి పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో, శాటిలైట్ ఛానెల్స్, లోకల్ కేబుల్ నెట్ వర్క్ లో ప్రసారమయ్యే అన్నిరకాల రాజకీయ ప్రకటనలను ఎంసిఎంసి కమిటి చే ముందస్తుగా అనుమతి పొందాలని, అదేవిధంగా పోలింగ్ రోజు, ముందురోజు ప్రచురితం అయ్యే ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాఇతర మాధ్యమాలలో ప్రకటనలను కూడా అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి మతాలు, వర్గాలపై దాడి, దుర్భాషలు, అనుచిత వాఖ్యలు లేకుండా ఉండడం, హింసను ప్రేరేపించడం, కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ఉండడం, న్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉండడం, దేశ సార్వభౌమత్వం ఐక్యతకు భంగం కలిగించేలా ఉండడం, వ్యక్తిగత దూషణలు లేకుండా తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని రాజకీయ ప్రకటనలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రింటింగ్ ప్రెస్ వారు కూడా అనుమతి తీసుకోవాలి అన్నారు. ప్రింటింగ్ చేసే పోస్టర్లు, కర పత్రాలలో ఎలాంటి విలేకుండా ఉండాలన్నారు. హైదరాబాద్ జిల్లాలో అసెంబ్లీ స్థానాలకు పోటిచేసే అభ్యర్థులకు మాత్రమే హైదరాబాద్ జిల్లా ఎంసిఎంసి కమిటీ చే రాజకీయ ప్రకటనలకు అనుమతి జారీచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, రిజిస్ట్రార్ అయిన రాజకీయ పార్టీలు రాజకీయ ప్రకటనలకు సంబంధించి రాష్ట్ర స్థాయి ఎంసిఎంసి కమిటికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు.

## సాఫ్ట్ వేర్ సంస్థలో అగ్ని ప్రమాదం..

# సిబ్బంది సురక్షితం

**హైదరాబాద్** హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని కెడ్బైస్ సాఫ్ట్ వెర్ కంపెనీ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించింది. తెలుగు అకాడమీ ఎదురుగా ఉన్న తిరుమల ఎస్టేట్ లోని రెండవ అంతస్తులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. సర్వర్ రూమ్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో కార్యాలయంలోని కంప్యూటర్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఉద్యోగులు అగ్నిమాపక సిబ్బంది సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. బిల్డింగ్ ఐదు అంతస్తులు కావడంతో దట్టమైన పొగ అలుముకుంది. దీనితో బిల్డింగ్ అద్దాలను అగ్నిమాపక సిబ్బంది ధ్వంసం చేశారు.

# వెంకటాపూర్‌లో ఉద్రిక్తత

### - జడ్పీ వైస్ చైర్మన్‌ను అడ్డుకున్న దళితులు

**మెదక్** మెదక్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి రావడంతో వివాదం ప్రారంభం అయింది. లావణ్య రెడ్డి వచ్చిన విషయం తెలుసుకుని స్థానిక దళితులు ఆమెను అడ్డుకున్నారు. గ్రామంలో ఉన్న దళితులకు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదని నిలదీసారు. సమాధానం చెప్పలేక జెడ్పి వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి తిరిగి వెళ్లిపోయారు.

## అత్తను కాల్చిచంపిన

# పోలీసు అల్లుడు

**హన్మకొండ** హన్మకొండ జిల్లా గుండ్లసింగారం ఇందిరమ్మకాలనీలో కానిస్టేబుల్ కాల్పుల కలకలం రేపింది. అత్తపై అల్లుడు ప్రసాద్ సర్వీస్ రివాల్వర్ తో కాల్పులు జరిపాడు. ఘటనలో అత్త కమల మృతి చెందింది. స్థానికులు కానిస్టేబుల్ ను పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. అస్థి వివాదంతో గొడవ జరిగినట్లు సమాచారం. ఐదు లక్షల కోసం అత్తపై కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధారించారు. కానిస్టేబుల్ ప్రసాద్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కోటపల్లి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు.

# వియేవోల అందోళన

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజల వద్దకు చేర్చుతున్న విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ (ఎవా) ల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత లజీనీ ఉద్యోగస్తులకు కాల పరిమితి సర్క్యులర్ తెచ్చి ఉద్యోగ భద్రత లేకుండా చేసిందని ఆరోపిస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎనిమిది వందల మంది వియేవోలు 36 గంటల ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని నిరసన తెలియజేస్తూ కలెక్టరేట్ ముట్టడికి యత్నించ గా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్ రూపాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి తమ డిమాండ్ నెరవేర్చకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## సమాచార హక్కు చట్టం

## -2005 ప్రజలచేతిలో వజ్రాయుధం



**బద్వేలు** బద్వేలు పట్టణం లోగల ఆర్.టి.సి కార్మికుల మజ్దూర్ యూనియన్ కార్యాలయం నందు కడప జిల్లా సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యాన సమాచార హక్కు చట్టం అమలుజరిగిన రోజు సందర్భంగా గురువారం చట్టంపైన అవగాహన సదస్సు ఏర్పాటుచేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 అక్టోబరు 12 న అమలుచేయడం జరిగినది.అవినీతి నిర్మూలన కు పారదర్శకత కు ,జవాబు దారి తనానికీ ఇది ప్రజలచేతిలో వజ్రాయుధమనీ ,ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందనీ,ఈ చట్టాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని,అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులకు గురిచేసి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అడిగిన వారికి సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, అన్ని మండల ,జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రీవెన్స్ సెల్ రోజున చట్టం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేయాలన్నారు.తర్వాత సమాచార హక్కు చట్టం సెక్షన్ల అవగాహన కరపత్రాలు మరియు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో బద్వేలు ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి జిల్లా ఇన్చార్జి యం.పిచ్చయ్య, బి.యస్.పి నియోజకవర్గ అధ్యక్షులు గౌస్పీర్,ఆవాజ్ కమిటీ బద్వేలు అధ్యక్షులు యస్.ఎ సత్తార్ ,డి.బి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.చిన్నయ్య, దళిత నాయకులు ఓ.యస్.వి ప్రసాద్,రాష్ట్ర కళాకారుల సంక్షేమ సంఘ నాయకులు సామ్యూల్, ముస్లింల మైనారిటీ నాయకులు రసూల్,మస్తానయ్య, ఖాజాహుస్సేన్, బి.సి సంఘ నాయకులు బోలా నారాయణ, జి.నాగేంద్ర, ఆర్.టి.ఐ సీనియర్ ఆక్టివిస్ట్ రాజగోపాల్ రెడ్డి,డి.వై.యఫ్. వై నాయకులు జి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి భవన్ ముందు

## దంపతుల ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్** ప్రగతి భవన్ వద్ద దంపతుల ఆత్మహత్యాయత్నం కలకలం లేపింది. నిజాంసాగర్ కు చెందిన మహేందర్ కుటుంబం సుమారు 20 ఏళ్ల క్రితం నగరానికి వచ్చి స్థిరపడ్డారు. పేదల కోసం అందిస్తామని చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాము ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నామని, తమకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు.

8 ఏళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం వేచి ఉన్న తమకు మొదట శాంక్షన్ అయిందని ఫోన్ చేశారని సంవత్సరం తర్వాత ఇప్పుడు కేటాయించలేదని బాధితులు ఆవేదన చెందాడు. రేషన్ బియ్యం తెచ్చుకొని తింటున్న తమకు కాకుండా ఇప్పటికే ఇల్లు ఉన్నవారికి కేటాయించడం ఏమిటని ఎమ్మెల్యేను నిలదీస్తే నీకు ఇవ్వాలని రూల్ ఉందా అని హేళనగా మాట్లాడారని తెలిపారు. దాంతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినా ఫలితం లేకపోవడంతో భార్య భర్తలు ప్రగతి భవన్ ముందు ఆత్మహత్యకు యత్నించామని, అయినా తమకు న్యాయం జరగలేదంటూ బాధితులు తెలిపారు

## ఆరోగ్యమే మహాభాగ్యం'

# నానుడిని నిజం చేసిన ప్రభుత్వం

### - హోంమంత్రి తానేటి వనిత

**కొవ్వూరు** 'ఆరోగ్యమే మహాభాగ్యం'అనే నానుడిని నిజం చేస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని హోంమంత్రి ప్రారంభించారు. క్యాంపులో అందిస్తున్న వైద్య సేవల తీరును మంత్రి పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అందరికీ ఆరోగ్యం అందించాలి.. వారి ఆయుషును పెంచాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ వైద్యులు ఎవరూ ఇంటివద్దకు వచ్చి పేద ప్రజల ఆరోగ్యక్షేమాలు తెలుసుకుని సేవలు అందించిన దాఖలాలు లేవన్నారు. దేశంలోనే మొదటిసారిగా స్పెషలిస్టులను ఇంటివద్దకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఏ గ్రామానికి, ఏ ప్రాంతానికి వెళ్లినా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు ఎంతో ఖరీదైన మందులను కూడా అందిస్తున్నామన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తోందన్నారు. మహిళా సాధికారిత సాధించే దిశగా జగనన్న పాలనలో అమ్మఒడి, ఆసరా, చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, మహిళల పేరిట ఇళ్ల పట్టాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తురన్నారు. మహిళలకే రైతులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందించిన సీఎం జగనన్న మాత్రమే హోంమంత్రి తానేటి వనిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో పాటు చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ వైద్య నిపుణులు, ఇతర వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి భవన్ దగ్గర ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్** డబల్ బెడ్ రూమ్ కోసం ప్రగతి భవన్ వద్ద ఆత్మహత్యానికి ఒక కుటుంబం ప్రయత్నించింది. సోమవారం రోజు జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుత్బుల్లాపూర్, ప్రగతినగర్ వాస్తవ్యులు మహేందర్ డబుల్ బెడ్రూమ్ కొరకు ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించి ధర్నా చేశారు. సకాలంలో స్పందించిన పోలీస్ సిబ్బంది అడ్డుకోవడంతో ముప్పు తప్పింది.

## ఎన్నికల వేళ బీజేపీకి కొత్త తల నొప్పి

### - రెండుగా చీలిన బీజేవైఎం

**హైదరాబాద్** ఎన్నికల వేళ, తెలంగాణ బీజేపీ యువ మోర్చాలో రచ్చ మొదలయింది. చివరకు రెండుగా చీలింది. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు బాను వర్గెస్, నేషనల్ ట్రెజరేర్ టీం సాయిగా మారింది. గురువారం నాడు నేడు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేవైఎం వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ అతిథిగా బీజేవైఎం నేషనల్ ప్రెసిడెంట్ తేజస్వి సూర్య హాజరయ్యారు. ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన అకామడేషన్ లో తేజస్వి సూర్య స్టే చేయకుండా సాయి తో వెళ్లాడని బీజేవైఎంలో ఒక వర్గం తప్పుపడుతున్నారు. ఒక కే వర్గానికి కొమ్ము కాసే విధంగా తేజస్వి సూర్య వ్యవహరిస్తున్నారు అని భాను వర్గం ఆరోపించింది. షెడ్యుల్ ప్రకారం 11 గంటలకు ప్రారంభం కావలసిన బీజేవైఎం వర్క్ షాప్ చాలా ఆలస్యంగా ప్రారంభం అయింది. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్, వర్క్ షాప్ కి నేను హాజరుకాను అంటూ అలిగి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. భానుప్రకాశ్ బుజ్జగించేందుకు తరుణ్ చుగ్ రంగంలోకి దిగారు.

## బీజేపీ నేతల ఆకస్మిక అందోళన

**విజయవాడ** బిజెపి నేతలు ఆకస్మిక ఆందోళన కు దిగడం తో ఉద్రిక్తత ఏర్పడింది. బిజెపి నాయకులు పోలీసులు కు మధ్య తోపులాట జరిగింది. కొద్ది సేపు ఏం జరుగుతుందో తెలియని వాతావరణం నెలకొంది. బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి అంబటి రాంబాబు చేసిన వాఖ్యలకు నిరసనగా విజయవాడ 1 టౌన్ కేబీఎన్ ఔ కాలేజ్ సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం తో పోలీసులు రంగంలోకి దిగారు. ఈసందర్భంగా బిజెపి నేతలు భోగవల్లి శ్రీ ధర్,నూతల పాటి బాల, మాదాల రమేష్, నరసరాజు, సుమతి తదితరులు పోలీసులు తో వాగ్వాదానికి దిగారు. అనంతరం బిజెపి నేత లను పోలీసులు అదుపులో కి తీసుకొన్నారు.

## స్కూటర్‌లో మూడు లక్షల నగదు

### - స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఖమ్మం** ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఖమ్మంలో అధికారులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంతం బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారిని సుమలత ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో 3 లక్షల నగదును పట్టుకున్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా ఓ వ్యక్తి కొప్పుల వెంకటేశ్వర్లు యాక్టివా స్కూటీలో తరలిస్తున్న నగదును సీజ్ చేశారు. ఈ వాహన తనిఖీల్లో త్రీ టౌన్ సీఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. పట్టుబడ్డ నగదును ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి సుమలత పోలీసుల సమక్షంలో డిపాజిట్ చేశారు.

## తాండూరులో

# రూ 7.96 లక్షలు సీజ్

**వికారాబాద్** ఎలాంటి ధ్రువ పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.7.96 లక్షలను తాండూరు పోలీసులు సీజ్ చేసారు. ఎవరైనా 50 వేలకు మించి డబ్బులు తరలించకుండా పోలీసులుకట్టడి చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు గురువారం తాండూరు పట్టణంలోని విలియం మూన్ చౌరస్తా వద్ద పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్ పై వస్తున్న వ్యక్తి వద్ద డబ్బులను గుర్తించారు. అతని వద్ద నుంచి రూ. 2.50 లక్షలను తాండూర్ పట్టణంలో మరో దగ్గర రూ.5.46 లక్షలను మొత్తం రూ.7.96 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. డబ్బులకు సంబంధించి ఎలాంటి ధ్రువపత్రం లేకపోవడంతో సీజ్ చేసారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టుబడిన డబ్బులను స్క్రీనింగ్ కమిటీ ముందు అప్పగించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన ధూపత్రాలను చూపిస్తే సీజ్ చేసిన డబ్బులను తిరిగి అప్పగిస్తామని తెలిపారు.

## కేంద్ర నిధులతోనే

# రాష్ట్ర సంక్షేమ పథకాలు

**నల్గొండ** ప్రాణాలకు తెగించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రజల కనీస ఆకాంక్షలు కూడా నెరవేరలేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శోభకరం ధ్లాజే అన్నారు.. రాష్ట్రంలో రైతంగం పరిస్థితి దయానియంగా మారిందని చెప్పారు. నల్గొండ జిల్లా నాగర్జున సాగర్ జరిగిన బిజెపి అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ముఖ్యుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.. పలు అభివృద్ధి పథకాల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న లక్షల కోట్ల నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. వాటికే పేర్లు మార్చి బిఆర్ఎస్ ప్రభుత్వం సొంత ప్రచారం చేసుకుంటుందన్నారు. పదేళ్ల కెసిఆర్ బంగారు తెలంగాణ పాలనలో అయినా కుటుంబమే బంగారం గా మారింది కానీ ప్రజలకు ఏమేలు జరగలేదని విమర్శించారు. సీఎం ఫామ్ హౌస్ లో పడుకుంటే ఆయన కుటుంబం అవినీతిలో మునిగి తేలుతుందని అన్నారు. ప్రభుత్వానికి రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా మార్పు కోరుకోవాలని బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని గుర్తించాలన్నారు.

# కాంగ్రెస్‌కు దిక్కేది.?

ఆ పార్టీలో జోష్ కనిపిస్తోంది. అయితే కొన్ని నియోజకవర్గాల్లో పార్టీని నడిపించే వారు లేక క్యాడర్‌లో జోష్ కనిపించడం లేదు.

### కంచుకోటలో కనుమరుగయ్యే పరిస్థితి

కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒకప్పుడు కంచుకోట. 2004, 2009లో జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో 10 కాంగ్రెస్ గెలుచుకుంది. కానీ 2014, 2018 ఎన్నికల్లో తర్వాత కేవలం ఒకే స్థానానికి పరిమితమైంది. జిల్లా వ్యాప్తంగా ప్రజాభిమానం ఉన్న నేతలకు కొదవ లేదు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వంటి పలువురు నేతలను ఉమ్మడి జిల్లాలోని ఏమారుమూల గ్రామానికి వెళ్లిన గుర్తుపట్టే అవకాశం ఉంది. వీరు ఒక్కప్పుడు పార్టీ టికెట్ల విషయం నుంచి గెలుపు వరకు బాధ్యత తీసుకొని సక్సెస్ అయిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాలుగు జిల్లాలుగా విడిపోవడంతో ప్రస్తుతం ముఖ్య నేతలు ఎవరి జిల్లాకు వారు పరిమితం అయ్యారు.

### నియోజకవర్గం దాటని శ్రీధర్‌బాబు

ఉమ్మడి జిల్లాలో ఎక్కడికి వెళ్లిన గుర్తించే నేతల్లో మాజీ మంత్రి, ప్రస్తుత మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్‌ను శాసించిన నేతగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం మంథని నియోజకవర్గం కొంతభాగం పెద్దపల్లి జిల్లాలో మరి కొంత భాగం జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉండటంతో శ్రీధర్‌బాబు తన నియోజకవర్గ పరిధిలో మాత్రమే పర్యటిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే కాంగ్రెస్ పార్టీకి కొంత ఓటింగ్ పెరిగే అవకాశం ఉంది.

### జగిత్యాల దాటని జీవన్‌రెడ్డి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాజీ మంత్రిగా జిల్లాకు చెందిన అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎం.సత్యనారాయణరావు, జువ్వాడి రత్నకర్‌రావు, శ్రీపాదరావు, వెంకటస్వామి వంటి వారితో కలిసి పని చేసిన అనుభవంతోపాటు ఉమ్మడి జిల్లాపై పూర్తి స్థాయి పట్టు ఉంది. ప్రస్తుతం జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లాకు మాత్రమే పరిమితం అయిన నేపథ్యంలో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాలపైన మాత్రమే దృష్టి సారిస్తున్నారు. ఎన్నికల సమయంలో జగిత్యాల జిల్లాతోపాటు కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే మంచి ఫలితాలు వస్తాయని విశ్లేష కులు అంటున్నారు.

### గందరగోళంలో పొన్నం ప్రభాకర్

ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఇటీవలికాలం వరకు పార్టీ కార్యక్రమాల్లో అంటి ముట్టనట్లుగా వ్యవహరించారు. ప్రస్తుతం హుస్నాబాద్ టికెట్‌పై దృష్టిసారించారు. ఉద్యమ కాలంలో పొన్నం పార్లమెంట్ లోపల బయట తెలంగాణకు అనుకులంగా ఉద్యమించిన తీరుతో ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడు.. ప్రస్తుతం పొన్నం ప్రభాకర్ పార్టీలో ప్రాధాన్యం లేక ఒక్క నియోజక వర్గానికి మాత్రమే పరిమితం కావడం కాంగ్రెస్ పార్టీకి నష్టంగానే భావిస్తున్నారు.

### ఎన్నికల సమయంలో గుర్తింపున్న లీడర్లేరీ.?

ఉమ్మడి కరీంనగర్ జిల్లాను నడిపించే నాయకుడు లేకపోవడంతో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న నేతలు ఎవరి నియోజకవర్గంలో వారే పాట్లు పడుతున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, వేములవాడ, మానకొండూర్, హుజూరాబాద్, రామగుండం, చొప్పదండి, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే క్లిష్ట సమయంలో ఉమ్మడి జిల్లాలో పేరున్న లీడర్ల నాలుగు సార్లు నియోజకవర్గాలకు వచ్చిపోతే కాస్త ఓటింగ్ శాతం పెరగడంతోపాటు పార్టీలో నేతల మధ్య ఉన్న చిన్నచిన్న విభేదాలు తొలిపోయేవని క్యాడర్ భావిస్తోంది.

## కోర్టు ద్వారా బిడ్డను చంపాలనుకుంటున్నారా.?

ధర్మాసనం గర్భవిచ్ఛిత్తికి అనుమతిస్తూ అక్టోబరు 9న తీర్పు వెలువరించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్రం పిటిషన్ దాఖలు చేసింది. ఆమె ఇప్పటికే 26 వారాల గర్భవతి అని.. పిండం బతికే అవకాశాలు ఉన్నాయని ఎయిమ్స్ వైద్యులు ఇచ్చిన నివేదికను సమర్పించింది.దీనిపై జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం భిన్నమైన తీర్పును వెలువరించింది. దీంతో గురువారం ఈ పిటిషన్ సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ముందుకు వచ్చింది. అబార్షన్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కడుపులో పిండాన్ని చంపేయాలని మమ్మల్ని ఆదేశించమంటారా? అని నిలదీసింది. అంతేకాదు, 26 వారాలు వచ్చే వరకూ ఎందుకు ఎదురుచూశారని, ముందే అనుమతి ఎందుకు తీసుకోలేదని సీజేఐ ప్రశ్నించారు. "తల్లి హక్కుతో పాటు గర్భస్థ శిశువు హక్కుల మధ్య సమతౌల్యత పాటించాల్సిన అవసరం ఉంది.. సజీవంగా ఉన్న ఆ పిండం బతికే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఆ గుండె చప్పుడును ఆపేయాలని ఎయిమ్స్ వైద్యులతో మేమే చెప్పాలని కోరుకుంటున్నారా? ఆ బిడ్డను మేం చంపలేం" అని ధర్మాసనం స్పష్టం చేసింది."కడుపులో పిండాన్ని మోస్తూ 26 వారాలుగా ఎదురుచూశారు ఇంకొన్ని వారాలు మోయలేరా? అప్పుడైతే ఆరోగ్యకరమైన శిశువు జన్మించే అవకాశం ఉంటుంది' అని కోర్టు వ్యాఖ్యానించింది. అలాగే, అబార్షన్ చేయించుకోకుండా కొన్ని వారాలు పిండాన్ని మోసే బాధ్యత గురించి ఆ మహిళతో మాట్లాడాలని కేంద్రం, పిటిషనర్ తరఫు న్యాయవాదులకు సూచించింది. అనంతరం తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపిస్తూ 'బిడ్డ పుట్టడానికి సిద్ధంగా ఉంది. పిండం జీవం సంకేతాలను చూపుతుంది కాబట్టి గర్భస్రావం చేయడం సరైనది కాదు. అబార్ట్ చేయాలనే ఆదేశంపై పునరాలోచించాలి' అని అన్నారు. అబార్షన్‌కు అనుమతి కోసం అత్యాచారం బాధితురాలు చేసిన విజ్ఞప్తిపై ది కోర్టు తీర్పును ఆమె తరఫున లాయర్ ఉదహరించారని తెలిపారు. 'ఆమె (పిటిషనర్) రేప్ బాధితురాలు కాదు. ఆమె మైనర్ కాదు. 26 వారాలుగా ఆమె ఏం చేస్తోంది?' అని వ్యాఖ్యానించారు.'బిడ్డ పుట్టడానికి అనుమతించడం ఒక ఎంపిక ప్రభుత్వం ఆ బాధ్యతలను చూసుకోవాలి మరికొన్ని వారాలు వేచి ఉండి, సాధారణ ప్రసవానికి వెళ్లవచ్చు ఈ సమయంలో తొందరగా ప్రసవం చేస్తే పిండంలో వైకల్యాలు ఏర్పడే అవకాశం ఉంది ప్రస్తుతం అంగవైకల్యంతో బిడ్డ పుడితే ఎవరూ దత్తత తీసుకోవడానికి ఇష్టపడరు' అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

## ప్యాకేజీ స్టార్, అభిమానుల ఓట్లను హోల్‌సేల్‌గా అమ్మేస్తాడు

7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని రాష్ట్రవ్యాప్తంగా మరో 14.33లక్షల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ప్రతీ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందని లక్షల విలువైన ఆస్తిని అక్కచెల్లెమ్మలకు అందించామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.75 లక్షలు ఖర్చు చేస్తున్నామని మౌలిక వసతులను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. ఉచితంగా ఇసుక, తక్కువ ధరకే స్టీల్, సిమెంట్ అందిస్తున్నామని వేల కోట్లు ఖర్చు చేసి ఇంటి కలను సాకారం చేస్తున్నామన్నారు. పేద అక్కచెల్లెమ్మలకు శాశ్వత చిరునామా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదలకు మంచి చేసే అవకాశం దేవుడు తనకు ఇచ్చారని నవరత్నాల్లోని ప్రతి పథకాన్ని బాధ్యతతో అమలు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో 35కు పైగా పథకాలు అమలవుతున్నాయని పేదవాడి బతుకులు మార్చాలన్న తాపత్రయంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.పేదవాడికి చంద్రబాబు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు సీఎం. తాను ఎమ్మెల్యేగా ఉన్న కుప్పంలో కూడా పేదలకు బాబు సెంటు స్థలం ఇవ్వలేదని ఈ ప్రభుత్వం వచ్చాకే కుప్పంలో కూడా 20 వేల ఇళ్ల పట్టాలిచ్చామన్నారు. గత ప్రభుత్వం ఏనాడూ పేదల మీద కనికరం చూపలేదని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా చంద్రబాబు కోర్టులకు వెళ్లారన్నారు. పేదలకు మంచి జరగకుండా అడుగడుగునా అడ్డుపడ్డారని మండిపడ్డారు.చంద్రబాబు కనీసం నెలరోజులపాటు రాష్ట్రంలో ఉన్నారా అని జగన్ప్రశ్నించారు. చంద్రబాబు ఇప్పుడు రాజమండ్రి జైలు సెంట్రల్ జైలులో ఉన్నారని చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు, బాలకృష్ణ ఎవరూ రాష్ట్రంలో ఉండరన్నారు. చంద్రబాబు సొంతిల్లు పక్క రాష్ట్రంలో ఉందని దత్తపుత్రుడి శాశ్వత చిరునామా హైదరాబాద్ దత్తపుత్రుడి ఇల్లాలు మాత్రం మూడు నాలుగేళ్లకు మారుతుంది అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకసారి లోకల్, ఒకసారి నేషనల్, మరోసారి ఇంటర్నేషనల్ అంటూ పవన్‌పై విరుచుకుపడ్డారు. ఆడవాళ్లు, పెళ్లిళ్ల వ్యవస్థపై ఆయనకు ఉన్న గౌరవం ఏంటో ప్రజలు ఆలోచించాలన్నారు. వాడుకోవడం, వదిలేయడంగానే నియోజకవర్గాలుగా ఆయన భావిస్తారంటూ విరుచుకుపడ్డారు. ప్యాకేజీ స్టార్‌కు భీమవరంతో, గాజువాకతో సంబంధం లేదు ఎల్లో బ్యాచ్‌కు ప్రజల మీద ప్రేమలేదన్నారు. వీళ్లు కావాల్సింది కేవలం అధికారం మాత్రమే అన్నారు. వీళ్లకు కేవలం ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడం హైదరాబాద్‌లో దోచుకున్నది పంచుకుంటారన్నారు. వీళ్లంతా ప్రజలతో చేసేది కేవలం వ్యాపారమేనని తన అభిమానుల ఓట్లను హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటాడు ప్యాకేజీ స్టార్ అంటూ పవన్ కళ్యాణ్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సరుకులు అమ్ముకునే వాళ్లను చూశాం కానీ పార్టీ, సొంతవారిని అమ్ముకునే వాళ్లను ఇప్పుడే చూస్తున్నామన్నారు. యూజ్ అండ్ త్రో అన్నది పవన్ పాలసీ అంటూ ధ్వజమెత్తారు. సొంత పార్టీని, సొంతవర్గాన్ని అమ్ముకేనే ఓ వ్యాపారి పవన్ మట్టి, మనుషులతో అనుబంధం లేని వ్యక్తులు అన్నారు. రాజకీయాలంటే విలువలు, విశ్వసనీయత ఉండాలన్నారు.సొంత పార్టీని, సొంత వర్గాన్ని అమ్ముకునే వ్యాపారి పవన్ అంటూ మండిపడ్డారు. షూటింగ్ గ్యాప్‌లలో రాష్ట్రానికి వస్తుంటాడని 'నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు' అని కూడా అనలేరన్నారు. ప్యాకేజీ స్టార్‌కు ఎంత ప్రేమ ఉందో కాపులు కూడా ఆలోచించాలని రాష్ట్రంపై ప్రేమలేని వాళ్లు రాష్ట్రం గురించి ఊగిపోతున్నారన్నారు. బాబుకు అధికారం పోతే వీళ్లకు ఫ్యూజులు పోతాయన్నారు. ప్రభుత్వం ఎంత మంచి చేసినా మంటలు పెట్టి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

## అసెంబ్లీ స్థానాలకు కొత్త ఇంఛార్జిల నియామకం

మల్కాజ్‌గిరి – ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ముదోల్ – మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్, ఉప్పల్ – చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం – మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, బెల్లంపల్లి %--% ఎంపీ వెంకటేశ్ నేత, జగిత్యాల – ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్, రామగుండం – మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, మంథని – ఈద శంకర్ రెడ్డి, పెద్దపల్లి – చైర్మన్ రవీందర్ సింగ్, మంచిర్యాల – ఎమ్మెల్సీ భానుప్రసాద్, చొప్పదండి– మంత్రి గంగుల కమలాకర్, నర్సాపూర్ – ఎమ్మెల్సీ వెంకటరాం రెడ్డి, జహీరాబాద్ –మాజీ ఎమ్మెల్సీ దేవీ ప్రసాద్, సంగారెడ్డి – చైర్మన్ వీ భూపాల్ రెడ్డి, చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, దుబ్బాక – చైర్మన్ బాలమల్లు, వేములవాడ – మాజీ ఎంపీ వినోద్ కుమార్, మానకొండూరు – సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ, మెదక్ – కే తిరుపతి రెడ్డి, ఆందోల్ – మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, ఖానాపూర్– ఎమ్మెల్సీ దండె విఠల్, ఎల్లారెడ్డి – మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్ గౌడ్, కామారెడ్డి – ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మంత్రి కేటీఆర్, బోథ్ – మాజీ ఎంపీ నగేశ్, వైరా– ఎంపీ నామా నాగేశ్వర్ రావు, సత్తుపల్లి– ఎంపీ పార్థసారథి రెడ్డి, చేవెళ్ల –ఎంపీ రంజిత్ రెడ్డి, వికారాబాద్ – ఎంపీ రంజిత్ రెడ్డి, ముషీరాబాద్ – ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, అంబర్‌పేట్ – కట్టెల శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ మోహన్ రావు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ – మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మక్తల్ – చైర్మన్ ఆంజనేయులు గౌడ్, గద్వాల్ – మాజీ చైర్మన్ రాకేశ్ చిరుమళ్ల, కల్వకుర్తి -- చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున సాగర్– ఎమ్మెల్సీ కోటి రెడ్డి, రామచంద్ర నాయక్, హుజూర్ నగర్ –విజయసింహా రెడ్డి, కోదాడ – ఎమ్మెల్సీ టీ రవీందర్ రావు, నల్లగొండ –జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ – ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, అచ్చంపేట – చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్, కొల్లాపూర్ – ఎంపీ రాములు, అలంపూర్ – ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్ రెడ్డి, భూపాలపల్లి – ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ములుగు – ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు – ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, వరంగల్ ఈస్ట్ – మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, భద్రాచలం – ఎమ్మెల్సీ తాత మధు, మహబూబాబాద్ –మంత్రి సత్యవతి రాథోడ్, నర్సంపేట – చైర్మన్ వీ ప్రకాశ్.

## చంద్రబాబుకు అస్వస్థత

అవసరం లేదని చెప్పారు. కాగా గురువారం మరోసారి చంద్రబాబు అస్వస్థతకు గురయ్యారు. చంద్రబాబుకు పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం ఆయన చర్మ సంబంధిత అస్వస్థతతో బాధపడుతున్నట్టు తేల్చారు. చంద్రబాబుకు చర్మ సంబంధిత అలర్జీ వచ్చిందని వైద్యులు తెలిపారు. దీంతో డెర్మటాలజీ స్పెషలిస్టును పంపించాలని జైలు అధికారులు రాజమండ్రి జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు లేఖ రాయటంతో వైద్యబృందం హుటాహుటిన సెంట్రల్ జైలుకు వెళ్లింది. దీంతో ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను జీజీహెచ్ అధికారులు జైలుకు పంపించారు. అయితే చంద్రబాబు ఎప్పటి నుంచో చర్మానికి సంబంధించిన ఇష్యూతో బాధపడుతున్న విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు వచ్చిన ఎలర్జీ ఎలాంటిది తనకు ఎప్పటి నుంచో ఉన్న ఇష్యూకి సంబంధించి ఏమైనా తిరగబడిందా లేదా జైలు వాతావరణ పడక ఆయనకు ఇబ్బంది తలెత్తిందా లాంటి విషయాలపై వైద్యులు నిశితంగా పరీక్షించనున్నారు. ఆ తర్వాత ఎలాంటి చికిత్స అందించాలి అన్నది నిర్ణయించనున్నారు.

## హమాస్ దాడులు ఉగ్ర చర్యే

శాంతియుత చర్చలు జరిపి గుర్తింపు పొందిన సరిహద్దుల్లో నివసిస్తూ సార్వభౌమాధికారం, పూర్తి స్వతంత్రతో వ్యవహరించే పాలస్తీనా ఏర్పాటును భారత్ ఎప్పుడూ సమర్థిస్తుంది. ఇందుకోసం పాలస్తీనా, ఇజ్రాయెల్‌లు నేరుగా సంప్రదింపులు జరపాలని భారత్ ఆశిస్తోంది' అని బాగ్చి పేర్కొన్నారు. ఇజ్రాయెల్, గాజాలో ఇరువర్గాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను పాటించాలన్నారు. ఇదే సమయంలో ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌కు భారత్.. ఆయుధపరంగా సాయం అందిస్తోందా? అని మీడియా ప్రశ్నించగా ప్రస్తుతం ఆ దేశంలో ఉన్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. కాగా, ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ అజయ్‌ను ప్రకటించింది. భారతదేశం-ఇజ్రాయెల్ సంబంధం గత దశాబ్దంలో లేదా బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం చట్రంలో వికసించింది. ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య మంచి స్నేహం ఉన్న విషయం తెలిసిందే. అంతేగాక, భారతదేశం అత్యంత విశ్వసనీయమైన రక్షణ, భద్రతా భాగస్వాములలో ఇజ్రాయెల్ ఒకటి. కాగా, ఇజ్రాయెల్‌పై గత కొద్ది రోజుల క్రితం ఒక్కసారిగా దాడి చేసి అనేక మంది ఇజ్రాయెల్ పౌరులను హమాస్ ఉగ్రవాదులు బలి తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఇజ్రాయెల్ ఇప్పుడు హమాస్ ఉగ్రవాదుల వేట కొనసాగిస్తోంది. హమాస్ పై భీకర దాడులకు దిగుతోంది. హమాస్ ఉగ్రవాదులు, ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడులతో ఇరువైపులా వేలాది మంది మరణించారు. అనేక మంది గాయాలపాలయ్యారు.

## గవర్నర్ స్పీడ్ బ్రేకర్ లాంటివాళ్లు, లేకుంటేనే ప్రమాదాలు

ఉండలేమని అన్నారు తమిళిసై. వైద్యురాలిగా ప్రజల నాడి తెలుసనని వారి బాగోగులు చూడటం కూడా గవర్నర్‌కు పాత్ర ఉండాలని తెలిపారు. సీఎం, గవర్నర్ మధ్య సత్సంబంధాలుండాలని చెప్పారు. దురదృష్టవశాత్తు తెలంగాణ సీఎంతో సంబంధాలు దెబ్బతిన్నాయని ఆమె గుర్తు చేశారు.

### గవర్నర్ పొలిటీషియన్ కాలేరు: తమిళిసై

దక్షిణాది రాష్ట్రాలకు సరైన అంచనాలు లేవని, దేశానికి చూపాల్సిన ప్రతిభ చూపడం లేదన్నారు తమిళిసై. రాజకీయ నాయకుడు గవర్నర్ కావొచ్చని కానీ గవర్నర్ రాజకీయ నాయకుడు కాలేరని సౌందర్ రాజన్ అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య గవర్నర్‌లు వారధులుగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఇబ్బంది పడకుండా తప్పులు జరగకుండా నివారించే బాధ్యత గవర్నర్‌లకు ఉంటుందన్నారు. దాన్ని తప్పుగా అర్థం చేసుకోవద్దని సూచించారు. తాను గవర్నర్‌గా ప్రజల కోసం పని చేస్తున్నానని చెప్పారు. మార్పులుగా మనం భావించేవి కొందరికి రాజకీయ ఎత్తుగడలుగా అనిపించవచ్చు. ఇదీ గవర్నర్ ముందున్న సమస్య. గవర్నర్లే బాధ్యత వహించాలి. వాటిని వ్యతిరేకించకూడదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గవర్నర్ అవసరం ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అధికారంలో ఉండటం అవసరమా? ముఖ్యమంత్రులు గవర్నర్లను కలవడం మానేస్తున్నారు. నేను రాజకీయాలను మిస్ అవుతున్నాను. కానీ గవర్నర్ పదవి ద్వారా ప్రజలకు సాయం చేసే స్థితిలో ఉండటం సంతోషంగా ఉంది. నాపై విసిరిన రాళ్లతో కోటను నిర్మిస్తాను' అని అన్నారు.

### ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్ ప్రారంభం

ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్ 2023 చెన్నైలో ఘనంగా ప్రారంభమైంది. రాజకీయ, సినీ, వ్యాపార రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన ప్రముఖులు ఈ సమ్మిట్‌లో పాల్గొని తమ అభిప్రాయాలు పంచుకున్నారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్ర, రాజకీయాల్లో మహిళల పాత్ర, గవర్నర్ పాత్ర, 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ఇలా చాలా అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.

ఈ సమ్మిట్‌ను తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏబీపీ నెట్‌వర్క్ సీఈవో అవినాష్ పాండే ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దక్షిణాది రాష్ట్రాల ప్రయాణం మానవ జాతికే స్ఫూర్తిగా ఉంటుందని కితాబు ఇచ్చారు. దక్షిణాది చాలా పురోభివృద్ధి సాధించిందన్నారు. దక్షిణ భారతదేశ చరిత్ర సంస్కృతి, ఆర్థిక పురోగతి, సామాజిక ఐక్యత సమ్మేళనమని అభిప్రాయపడ్డారు. మన దేశంలో దక్షిణాది రాష్ట్రాలు అత్యధిక జిడిపిని కలిగి ఉన్నాయని ఆరోగ్య సంరక్షణ వంటి అంశాల్లో దక్షిణ, ఉత్తరాది మధ్య వ్యత్యాసం చాలా స్పష్టంగా ఉందని తెలియజేశారు.

## విలీనంపై తేల్చేసిన షర్మిల

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఈసారి ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోరు జరుగనుండగా ఇప్పుడు కొత్తగా జనసేన, బీఎస్పీ, టీజేఎస్, వైఎస్సార్ తెలంగాణ పార్టీలు కూడా బరిలోకి దిగుతుండటంతో పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది. అయితే వైఎస్సార్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందంటూ పెద్ద ఎత్తున వార్తలు రాగా ఇప్పుడు వాటికి షర్మిల చెక్ పెట్టేశారు. హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో నిర్వహించిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. అయితే ఈసారి ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని షర్మిల స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ తరఫున పోటీ చేయాలని భావిస్తున్న అభ్యర్థులు టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని షర్మిల సూచించారు.

ఇదిలా ఉంటే తాను ఎక్కడి నుంచి పోటీ చేయనున్నారో కూడా షర్మిల స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలోని పాలేరుతో పాటు మరో స్థానం నుంచి పోటీ చేయనున్నట్టు షర్మిల వెల్లడించారు. ఆ మరో స్థానం మిర్యాలగూడ అని శ్రేణులు చెప్పుకుంటున్నారు. అయితే తానే కాదు తన తల్లి విజయలక్ష్మి, భర్త బ్రదర్ అనిల్ కూడా పోటీ చేసే అవకాశమున్నట్టు లీకులిచ్చారు. వాళ్లిద్దరూ కూడా పోటీ చేయాలని చాలా మంది డిమాండ్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మరోవైపు రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను గద్దె దించటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు షర్మిల తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో కలిస్తే బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు చీలవని భావించినట్టు షర్మిల చెప్పుకొచ్చారు.

# రేవంత్, హరీష్ రావు బకరాలు

### పెద్ద సార్ ఆమోదం కోసం కాంగ్రెస్ పార్టీ లిస్ట్

సీట్ల విషయంలో కలిసి కట్టుగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని బండి అన్నారు. తమ పార్టీ అభ్యర్థుల లిస్ట్ ఢిల్లీకి వెళ్లిందని, కానీ కాంగ్రెస్ పార్టీ లిస్ట్ మాత్రం ప్రగతి భవన్‌కి వెళ్లిందని ఎద్దేవా చేశారు. పెద్ద సార్ ఆమోదం కోసం కాంగ్రెస్ పార్టీ లిస్ట్ వెయిట్ చేస్తోందని, పాపం ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలీదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెరవెనుక చాలా విషయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వచ్చే అవకాశం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఎంఐఎం మధ్యవర్తిత్వం వహిస్తోందని, అధికారం కోసం మూడు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. రేవంత్, హరీష్‌లు ఇద్దరు బలిచ్చే బకరాలు అని కాంగ్రెస్‌లో బకరా రేవంత్ అయితే, బీఆర్ఎస్‌లో హరీష్ రావు అంటూ బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం

రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. అప్పుల్లో ఉన్న తెలంగాణ, ప్రజలు బాగుపడాలంటే బీజేపీతోనే సాధ్యమన్నారు. అది నమ్మి చాలా మంది ముఖ్య నేతలు బీజేపీలో చేరుతున్నారని బండి చెప్పారు. రాబోయే రోజుల్లో చేరికలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారని, ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గత ఉపఎన్నికల్లో బీజేపీని నమ్మి గెలిపించారని, ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందన్నారు.

### సీఎం కుర్చీ కోసం కేటీఆర్, హరీష్ కొట్టుకుంటున్నారు

రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని నువ్వు కొట్టు నేను ఏడుస్తా అన్న చందంగా ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే కేసీఆర్ 30 మంది డబ్బు ఇచ్చారని, ఎవరు గెలిచినా తన ఖాతాలో వేసుకోవడానికి కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలను గెలిపించుకోవాలని బీఆర్ఎస్‌కు లేదని, ఇండిపెండెంట్ గెలిచినా డబ్బు పంపించే అలవాటు కేసీఆర్‌ది అన్నారు. మంత్రులు కేటీఆర్, హరీష్ రావు సీఎం కుర్చీ కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఇద్దరు మంత్రులు మేనిఫెస్టో పేరుతో సీఎం కేసీఆర్‌తో సమావేశం అయ్యి కుర్చీ కోసం పోటీ పడుతున్నారని ఆరోపించారు. వీరిద్దరి ప్రవర్తనతో కేసీఆర్ తల బాదుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచే కేసీఆర్ రాజకీయ జీవితం ప్రారంభమైందని, అందుకే తెరవెనుక మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. పొరపాటున కూడా కేసీఆర్‌ను బీజేపీలోకి రానివ్వమంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## స్కిల్ కేసు వెనుక ఏదో జరుగుతోంది

స్పందించారు. స్కిల్ కేసు వెనుక ఏదో జరుగుతోందని అనుమానం వెలిబుచ్చారు. తన తల్లి నారా భువనేశ్వరి ఐటీ రిటర్నులు సీఐడీ చేతికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తన తల్లి ఐటీ రిటర్నుల విషయంలో సీబీడీటీకి ఫిర్యాదు చేస్తానని అన్నారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. అక్రమ కేసుపై వైసీపీ క్యాడర్ లోనే అనుమానం ఉందని లోకేశ్ పేర్కొన్నారు. గత 10 రోజులుగా కేసు విషయమై వైసీపీ మాట్లాడడంలేదని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీల నేతలను కలిశానని తెలిపారు. ఇక చంద్రబాబు అంశంలో తాము 17ఏ అంశాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేశామని అన్నారు. 17ఏ పరిగణనలోకి తీసుకోకపోతే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురవుతాయని పేర్కొన్నారు. అమిత్ షాతో భేటీపైనా లోకేశ్ వివరణ ఇచ్చారు. అమిత్ షాకు అన్ని వివరాలు తెలియజేసినట్టు వెల్లడించారు. చంద్రబాబు ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నట్టు చెప్పానని, చంద్రబాబు భద్రత పరంగా ఉన్న ఆందోళనను కూడా అమిత్ షా దృష్టికి తీసుకెళ్లానని వివరించారు. "సీఐడీ ఎందుకు పిలిచింది, ఎన్ని కేసులు పెట్టారని అమిత్ షా అడిగారు. పూర్తిగా రాజకీయ కక్షతోనే పెట్టిన కేసులు అని ఆయనకు చెప్పాను. ఇదంతా బీజేపీనే చేయిస్తోందని ఒక ఎంపీ, మంత్రి నేరుగా అన్నారని అమిత్ షాతో చెప్పాను. బీజేపీ పేరు చెప్పి కక్ష సాధిస్తున్నారని అమిత్ షా అన్నారు. చంద్రబాబు అరెస్ట్ వెనుక బీజేపీ లేదని అమిత్ షా స్పష్టంగా చెప్పారు. బీజేపీపై జగన్ నిందలు మోపుతున్నారని కూడా ఆయన అన్నారు. ఈ కేసుల వ్యవహారంలో బీజేపీ పాత్ర ఉందని నేను అనుకోవడంలేదు. బీజేపీ నేతల మౌనంతోనే ఆరోపణలు వచ్చాయనుకుంటున్నాను. నిజం వైపు ఉండాలని అమిత్ షాను కోరాను. జరుగుతున్న పరిణామాల గురించి రాష్ట్రం నుంచి అమిత్ షా సమాచారం తీసుకున్నట్టు తెలిసింది. అమిత్ షా వద్ద ఎలాంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదు" అని లోకేశ్ వెల్లడించారు.

## బీజేపి జిల్లా కార్యదర్శిగా పీసరి నర్సయ్య నియామకం

**కోరుట్ల** భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా పీసరి నర్సయ్య ను నియమించినట్లు ఆ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు ఓ ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా పిసరి నర్సయ్య మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు, నియోజకవర్గంలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు వివిధ హోదాల్లో ఉన్న నాయకులందరి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..తమపై నమ్మకం ఉంచి,ఈ పదవి బాధ్యతను అప్పజెప్పినందుకు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. బిజెపి పార్టీ అంటేనే పేదల పార్టీ అని నరేంద్ర మోడీ అంటేనే పేదల నాయకుడని నరేంద్ర మోడీ సారాధ్యంలో పనిచేస్తున్న బిజెపి ప్రతి కార్యకర్త దేశ రక్షణ ధ్యేయంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తామన్నారు..కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజలకు తెలియజేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పార్టీ పరిపాలన గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే అసెంబ్లీ పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు..

## సమాచార హక్కు చట్టం ఒక ఆయుధం

**హైదరాబాద్** సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సమాచార హక్కు చట్టం జాతీయ అవగాహన సదస్సు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాష్ ముదిరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అవినీతిపరుల అటకట్టించేందుకు దోహద పడుతుంది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తనకు కావలసిన ఏ సమాచారం అయినా పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అన్నారు.సమాచార హక్కు చట్టం ఎంత గొప్పదో అంత నిర్లక్ష్యం చేయబడ్డది. ఏ రంగం లో నైనా చేస్తున్న పని ప్రజలకు స్పష్టంగా తెలియాలి . ప్రభుత్వ పరంగా జరిగేది ఏదైనా ప్రతీ పౌరుడికి తెలుసుకునే బాధ్యత ఉంటది. సమాచార హక్కు చట్టం కింద సమాచారం సేకరించడం ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో క్రియా శీలకంగా ఉంటుంది. చాలా విషయాలలో సమాచార హక్కు చట్టంఅనగానే చాలామందికి భయం ఉంటది. ప్రజలు చైతన్యవంతం అయితే తప్ప సమాజంలో మార్పు రాదని అన్నారు. సమాచార హక్కు చట్టం గురించి వీలైనన్ని సదస్సులు జరిపి అవగాహన కల్పించాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సమాచార హక్కు చట్టం గురించి నేర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి చైర్మన్ కేశవులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టిఐ చీఫ్ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, జస్టిస్ గ్రంధి భవాని ప్రసాద్, రిటైర్డ్ ఐఏఎస్ ముక్తేశ్వర్ రావు, రిటైర్డ్ సిబిఐ అధికారి బాలకిషన్ రావు, రాష్ట్ర కన్వీనర్ ఉషారాణి, ఐఎఫ్ టి యు అధ్యక్షులు వెంకటేశ్వర్లు, , మిని అంగన్ వాడి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రాష్ట్రాల్లో సీనియర్ అధికారులను బదిలీ చేసిన కేంద్ర ఎన్నికల కమిషన్

**హైదరాబాద్** ఐదు రాష్ట్రాల్లో సీనియర్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది. హైదరాబాద్ ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్‌గా విక్రమ్‌సింగ్ మాన్ నియమితులయ్యారు. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో సీనియర్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది.

బదిలీ అయినవారిలో తొమ్మిది మంది జిల్లా కలెక్టర్లు, 25 మంది పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు ఉన్నారు. ఇందులో తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతోపాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు. వీరి స్థానంలో కొత్తవారిని నియమించాలని, రి స్థానాల్లో ఇతర అధికారుల నియామకం కోసం ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున అధికారుల పేర్లతో అవసరమైన జాబితాను గురువారం సాయంత్రంలోగా అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో బదిలీ అయినవారి స్థానంలో ఇన్‌చార్జిలను నియమిస్తూ డీజీపీ అంజనీ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ సీపీగా విక్రమ్‌సింగ్ మాన్, వరంగల్ సీపీగా డీ.మురళీధర్, నిజామాబాద్ సీపీగా ఎస్.జయరాంను నియమించారు.

# నెగెటివ్ రివ్యూస్ రావడంతో
# తెలుగులో రిలీజ్‌పై అనాసక్తి

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ఆంటోనీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బిచ్చగాడు సినిమాతో తెలుగువారిని తన అభిమానులుగా చేసుకున్న విజయ్.. ఆ సినిమా తరువాత తన అన్ని సినిమాలను తెలుగులో రిలీజ్ చేస్తున్నాడు. ఇక ఈ మధ్యనే ఆయన ఇంట్లో పెద్ద విషాదం జరిగిన విషయం తెలిసిందే. ఆయన పెద్ద కూతురు మీరా ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఒత్తిడికి లోనైనా ఆమె.. ఇలాంటి షాకింగ్ నిర్ణయం తీసుకుంది. కూతురు చనిపోవడంతో విజయ్ ఎంత కృంగిపోయాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కూతురు చనిపోయిన తర్వాత విజయ్ ఒక కీలక నిర్ణయం తీసుకున్న విషయం కూడా తెలిసిందే. ఇక కూతురు చనిపోయిన వారం రోజులకే విజయ్ మీడియా ముందుకు వచ్చి తన సినిమాకు ప్రమోషన్స్ మొదలుపెట్టి షాక్ ఇచ్చాడు. ఆ సినిమానే రత్తం. సీఎస్ ఆముదన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 6 న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కూతురు చనిపోయిన బాధలో ఉన్నా కూడా.. సినిమాకు ప్రమోషన్స్ చేశాడు విజయ్. ఇక తమిళ్ లో రిలీజ్ అయిన మూడు రోజులకు తెలుగులో కూడా రిలీజ్ చేయాలనీ అనుకున్నారు. కానీ, కొన్ని కారణాల వలన ఆ పని చేయలేకపోయారు. ఇక ఇప్పుడు అసలు అవసరం లేదని అనుకుంటున్నారట. తమిళ్ లో ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేదని, నెగెటివ్ రివ్యూస్ రావడంతో తెలుగులో రిలీజ్ చేసి అనవసరంగా డబ్బులు వేస్ట్ చేయించడం ఎందుకని మేకర్స్ భావిస్తున్నారని టాక్ నడుస్తుంది. కూతురు చనిపోయిన బాధలో ఉన్న విజయ్ ఆంటోనీకి రత్తం సినిమా కొంతలో కొంత అయినా రిలాక్స్ ను ఇస్తుందని ఆయన అభిమానులు భావించారు. కానీ, అది కూడా కుదరలేదు.. ఇప్పుడు ఈ సినిమా తెలుగులో కూడా రిలీజ్ కాకపోవడంతో విజయ్ ఫాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు.




# 16న వస్తున్న
# సైంధవ్ టీజర్




టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి సైంధవ్ వెంకటేశ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రాన్ని హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వెంకటేశ్ 75వ సినిమాగా వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్‌లో సాగే మిషన్ నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను అక్టోబర్ 16న లాంఛ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. మిషన్‌లో బిజీగా ఉన్న వెంకీ టీజర్ అప్‌డేట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంతో నవాజుద్దీన్ సిద్దిఖీ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. మేకర్స్ సైంధవ్ పాత్రలను పరిచయం చేస్తూ ఇప్పటికే విడుదల చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా కనిపించనుంది. రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో నటిస్తున్నాడు. చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన సైంధవ్ గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. సైంధవ్.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో 2024 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తున్నారు. సంతోష్ నారాయణన్



# ఇప్పుడు నా టైమ్
# నడుస్తోందంటోన్న రష్మిక



అల్లు అర్జున్ నటించిన పుష్ప తో పాన్ ఇండియా హీరోయిన్‌గా మారిపోయింది రష్మిక మంధాన. ప్రస్తుతం ఆమె దక్షిణాది లతో పాటు హిందీ మూవీస్‌లోనూ నటిస్తూ బిజీబిజీగా ఉంటోంది.స్టార్ హీరోల ల్లో గ్లామర్ రోల్స్ చేస్తూనే లేడీ ఓరియంటెడ్ చిత్రాల్లోనూ నటిస్తోంది.అల్లు అర్జున్ నటించిన పుష్ప తో పాన్ ఇండియా హీరోయిన్‌గా మారిపోయింది రష్మిక మంధాన. ప్రస్తుతం ఆమె దక్షిణాది లతో పాటు హిందీ మూవీస్‌లోనూ నటిస్తూ బిజీబిజీగా ఉంటోంది. స్టార్ హీరోల ల్లో గ్లామర్ రోల్స్ చేస్తూనే లేడీ ఓరియంటెడ్ చిత్రాల్లోనూ నటిస్తోంది. అయితే కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీల్లో రష్మికకు వరుసగా అపజయాలే ఎదురవుతున్నాయి. కోలీవుడ్‌లో రష్మిక ఎంట్రీ ఇచ్చిన కార్తీ సుల్తాన్ పెద్దగా ఆడలేదు. విజయ్ దళపతి వారసుడులో కూడా తన నటనకు స్కోప్ లేకుండా పోయింది. ఇక బాలీవుడ్‌లో తను నటించిన మిషన్ మజ్ను, గుడ్ బై లకు మంచి పేరొచ్చినా కలెక్షన్లు మాత్రం రాలేదు. ఇక పుష్ప తర్వాత తెలుగులో రష్మిక నటించిన ఆడవాళ్లు మీకు జోహార్లు పెద్దగా ఆడలేదు. అయితే ఇప్పుడిప్పుడే తన టైమ్ బాగుంటోందంటోంది నేషనల్ క్రష్. జీవితంలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో మంచి టైమ్ వస్తుందని, అలా తనకిప్పుడు మంచి రోజులు నడుస్తున్నాయని రష్మిక చెప్పింది. తనకు మంచి పాత్రలు వస్తుండడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొంది. కాగా రష్మిక ప్రస్తుతం రణ్‌బీర్ కపూర్ తో కలిసి యానిమల్ లో నటిస్తోంది. అలాగే పుష్ప 2, రెయిన్ బో లు రిలీజ్‌కు సిద్ధంగా ఉన్నాయి. త్వరలోనే ఈ మూవీస్ ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

# బ్లాక్ డ్రెస్‌లో అదరగొడుతుంది



యంగ్ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.సీరియల్ నటిగా కెరీర్ ను ప్రారంభించిన పాయల్ రాజ్ పుత్ పంజాబీ, హిందీ చిత్రాలతో నటిగా మారింది.ఆ తర్వాత నేరుగా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి అదరగొట్టింది.పాయల్ 'ఆర్స్ ఎక్స్ 100'సినిమా తో తెలుగు ఇండస్ట్రీ కి పరిచయం అయింది. ఆ సినిమా ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మొదటి చిత్రంతోనే పాయల్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తన బోల్డ్ పెర్ఫామెన్స్తో మతులు పోగొట్టింది. అప్పట్లో ఈ భామ అందాల ఆరబోత టాలీవుడ్ లో సెన్సేషన్ గా మారింది.. ఆ తరువాత ఇక్కడ ఆమె . 'సీత', 'ఆర్డీఎక్స్ లవ్', 'వెంకీ మామా', 'డిస్కో రాజా', 'అనగనగ ఓ అతిథి', 'తీస్ మార్ ఖాన్', 'జిన్నా' వంటి సినిమాల్లో మెరిసింది. అయితే కొన్నాళు గా ఈ ముద్దుగుమ్మ సినీ కెరీర్ అంతా సాఫిగా సాగడం లేదు.తమిళంలోకీ ఎంట్రీ ఇచ్చినా కూడా అక్కడా సరైన సినిమా పడలేదు. నటించిన చిత్రాలూ ఆశించిన విజయాలను ఇవ్వలేదు..దీంతో మరోసారి తన మొదటి సినిమా 'ఆర్ ఎక్స్100' డైరెక్టర్ అజయ్ భూపతితో చేతులు కలిపింది.వీరిద్దరి కాంబోలో ప్రస్తుతం 'మంగళవారం' సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ చిత్రం లో పాయల్ లుక్ ఎంతగానో ఆకట్టుకోబోతోంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, సాంగ్స్ సినిమాపై ఆసక్తిని పెంచేశాయి. ఈ క్రమంలో ప్రమోషన్స్ ను కూడా ఎంతో ఆసక్తికరంగా నిర్వహిస్తున్నారు.

పాయల్ ఈ సినిమాపైనే ప్రస్తుతం భారీగా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఈ క్రమంలోనే పాయల్ కూడా తన అభిమానులను మరింతగా ఆకట్టుకునేందుకు నెట్టింట తెగ సందడి చేస్తోంది. అదిరిపోయే అవుట్ ఫిట్లలో ఫొటోషూట్లు చేస్తూ ఎంతగానో ఆకట్టుకుంటోంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ అవుట్ ఫిట్ లో దర్శనమిచ్చింది.

హాట్ థైస్ అందాలతో మతులు పోగొట్టింది. లేక్ వ్యూ పాయింట్ వద్ద కిర్రాక్ ఫోజులిస్తూ కుర్ర గుండెల్ని దోచుకుంది. గ్లామర్ మెరుపులతోనూ మైమరిపించింది. ఈ భామ అదిరిపోయే స్టిల్స్ కు ఫ్యాన్స్ తో పాటు నెటిజన్లు ఎంతగానో ఫిదా అవుతున్నారు.

# కష్టాలను తట్టుకుని ముందుకు సాగా
# మాస్ మహారాజా రవితేజ




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ తొలిసారి పాన్ ఇండియా సినిమా టైగర్ నాగేశ్వర రావుతో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రవితేజ టీం. ప్రమోషన్స్ టైంలో ఏదో ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. తాను ఈ స్థాయికి రావడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని, ఇప్పుడు కెరీర్ తొలినాళ్లలో తాను పడ్డ ప్రతీ కష్టాన్ని, ఇబ్బందులను ప్రేమిస్తున్నానని చెప్పుకొచ్చాడు రవితేజ. కెరీర్‌లో నిలదొక్కుకునే సమయంలో ప్రతి ఒక్క రోజును గుర్తుంచుకుంటా. ప్రతీ కష్టాన్ని ఎంజాయ్ చేస్తా. నేనెప్పుడూ నిరాశ పడలేదు. ఏదో ఒక రోజు నిలదొక్కుకుంటానని నాకు తెలుసు.. అని చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ కామెంట్స్ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపుతున్నాయి. ఇటీవలే హిందీ ప్రమోషన్స్ లో భాగంగా జరిపిన చిట్‌చాట్‌లో అనుపమ్ ఖేర్, రవితేజ మధ్య జరిగిన ఓ సంఘటన తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. 1988లో రవితేజ నాతో ఫొటో దిగుతానని అడిగాడు. కానీ నేను తిరస్కరించానన్నాడు అనుపమ్ ఖేర్. అయితే అప్పట్లో తన దురుసు ప్రవర్తనను గుర్తు చేసుకొని.. రవితేజకు క్షమాపణలు చెప్పారు అనుపమ్ ఖేర్. ఈ వీడియో కూడా నెట్టింట వైరల్ అవుతోంది. 1970స్ కాలంలో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా పేరు గాంచిన టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథగా పాన్ ఇండియా స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ కృతిసనన్ సోదరి నుపుర్ సనన్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.

# సమాధానం చెప్పలేక సహనం కోల్పోయిన మంత్రిమల్లారెడ్డి



- వాస్తవాలు అడుగుతే తట్టుకోలేక జర్నలిస్టుల పైన చిరుబురులు - మంత్రి మల్లారెడ్డి కి జర్నలిస్టులు అంటే అంత చులకననా.?
- జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అవస్థలు - మంత్రి మల్లారెడ్డి వ్యవహారంపై జర్నలిస్టులు ఆగ్రహం
- ఇలాంటి వ్యక్తి ప్రజాప్రతినిధిగా ఉండే అర్హత లేదంటున్న జర్నలిస్టులు
- మల్లారెడ్డి కి ఓటు వేసే ముందు 100 సార్లు ఆలోచించుకోండి అంటూ ప్రజలకు విన్నపం

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మంత్రి మల్లారెడ్డి మానసికంగా ఫిట్ లేరని అంతా తికమక వ్యవహారాలు చేస్తున్నారని ఓ స్థాయిలో యూస్ లెస్ ఫెలో అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఘాటుగా తిట్టారు అందుకు తగ్గట్టుగానే మల్లారెడ్డి వ్యవహారం కూడా అలానే ఉంది. గుండ్లపోచంపల్లిల్లో ఈనెల 18న జరగబోయే ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ బహిరంగ సభను నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం సభా ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారని పొగడ్తలు అలవాటు కాబట్టి అలానే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు త్రాగునీరు,సాగునీటితోపాటు 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ స్కాముల ప్రభుత్వమని, బిజెపి పబ్లిక్ సెక్టార్ ఆస్తులను అమ్ముకునే ప్రభుత్వమని మంత్రి మల్లారెడ్డి విమర్శించారు.అదే సమయంలో జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు మంత్రి మల్లారెడ్డి ఇవేం ప్రశ్నలయ్యా నువ్వేమైనా కొత్తగా జర్నలిజం లోకి వచ్చినావా లేకపోతే ట్రైనింగ్ తీసుకొని వచ్చి నన్ను ప్రశ్న అడుగు అంటూ అక్కడ ఉన్న జర్నలిస్టులను కించపరిచే విధంగా తికమకగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరుతున్నారని వార్తలు వస్తున్నాయి దానిపై మీ స్పందన ఏంటి అని మంత్రిని విలేకరులు ప్రశ్నించగా నీకు ఫోన్ చేసి చెప్పిండా.? పోతే పోనీ కారు లోడ్ ఎక్కువైంది అంటూ సదరు జర్నలిస్టులపై కారణం లేకుండా మంత్రి మల్లారెడ్డి విరుచుకుపడడంతో జర్నలిస్టులందరూ అక్కడినుండి వెళ్ళిపోయారు. ఇటీవల కాలంలో మంత్రి మల్లారెడ్డికి ఓపిక సహనం లేకుండా పోయాయని ఆయన చెప్పే కబుర్లు వింటే మంచి వాళ్ళని లేకపోతే ఇలా నూటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంత్రి మల్లారెడ్డి కి అలవాటుగా మారింది. ఒకానొక సమయంలో ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కాని పరిస్థితి ఇలాంటి వ్యక్తి రాష్ట్రనికి మంత్రి కావడం మన దౌర్భాగ్యం అని విలేకరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రజలు ఎవరికి ఓటు వేయాలో ఎవరికి ఓటు వేయొద్దు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని జోకర్లుగా వ్యవహరించే వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా చేస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని సూచిస్తున్నారు. సో ప్రజలే డిసైడ్ చేసుకోవాలి జోకర్ నాయకులు కావాలో.? ప్రజా సేవ చేసే నాయకులు కావాలో.?

# నేను పోలీస్ డిపార్ట్మెంట్ని నాకు ఎదురు వచ్చేది ఎవరు..?

- నేను సెంట్రల్ జోన్ గాంధీనగర్ పోలీస్ స్టేషన్లో డ్యూటీ చేస్తా
- నా ఇష్టం నేను చెట్టు నరుకుంటా మీరు ఎవరు అడగడానికి - ఏ అధికారి వస్తదో రమ్మను నేను సెటిల్ చేస్తా





బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగవ డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ పార్క్ ఎదురుగా ఇష్టం వచ్చినట్టు తన ఇంటికి చెట్టు అడ్డొస్తుందని పూర్తిగా నరికి వేసిన ఓ వ్యక్తి ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీళ్ళపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసులు ఆగ్రహం చెందుతున్నారు. నీడనిచ్చిన చెట్టుని నరకడం చాలా బాధాకరం బోడుప్పల్లో ఎక్కడో ఒకచోట రోజు రోజు ఎలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. అటవీ శాఖ అధికారుల నుండి అనుమతులు లేకుండా చెట్లను నరికేస్తున్నారు ఇలాంటి వ్యక్తులపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసులు కోరుతున్నారు. చెట్టంత మనిషి అని, చెట్టంత ఎదిగాడు అంటారు.ఈ విశ్వం అంతా పంచ భూతాత్మకమైనదే. చెట్లు తదితరాలలో కూడా మనిషిలో ఉన్నట్లే పంచభూతాలూ ఉన్నాయి. వాటికి కూడా మనిషికిలాగే వినటం, వాసన చూడటం, రసం, స్పర్శ, దృష్టి అనే ఐదు ఇంద్రియాలూ ఉన్నాయి. అవి ఇతర జంతువులకులాగా పైకి కనిపించక పోవచ్చు. అంతమాత్రం చేత వాటిని లేవు అని అనటానికి వీలు లేదు. వృక్షాల్లోనూ ఆకాశమనేది ఉంది. చెట్లకు స్పర్శను పొందే లక్షణం ఉంది. అలాగే గాలి వీచినప్పుడు, పిడుగులు పడ్డప్పుడు కలిగే ధ్వనులకు పువ్వులు, పండ్లు రాలిపడుతుంటాయి. అంటే ఆ ధ్వనిని వినే శక్తి ఆ చెట్లకుంది.తీగలు చెట్లను చుట్టుకొని, లేదంటే పందిరికి ఎగబాకుతూ ముందుకు సాగిపోతుంటాయి. ముందుకు పోవాలంటే, ముందు ఏముందో అర్థం కావాలంటే ఎంతో కొంత దృష్టి ఉండాలి. ఈ తీగలు సాగే స్థితిని చూస్తే దృష్టి కూడా ఉంది అనే విషయం అర్థమవుతుంది. పవిత్రమైన గంధం కానీ, ధూపం కానీ ఆ చెట్లకు సోకినప్పుడు అవి చక్కగా ఎదుగుతుంటాయి.సుఖ దుఃఖాలను పొందే లక్షణాన్ని అవి కలిగి ఉన్నాయి . మనిషిలో ఎలా పరిణామ క్రమం ఉంటుందో వాటిలోనూ అలాంటి పరిణామక్రమమే కనిపిస్తూ ఉంటుంది. మొలకెత్తటం, పెరిగి పెద్దవ్వటం, పుష్పించి ఫలాలను ఇవ్వటం, కొంత కాలానికి వయస్సుడిగి నశించటం ఇవన్నీ చూస్తే ప్రాణం ఉన్న మనిషిలాగే చెట్టు కూడా కనిపిస్తుంది. వాయువును గ్రహించటం, తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేసుకోవటం, ఆహారం మారినప్పుడు తరగటం, పెరగటం ఇవన్నీ చెట్లలో కనిపిస్తుంటాయి.

వ్యాధి సోకితే మనిషి బాధపడినట్లే చీడపీడలు సోకిన చెట్టు కూడా బాధ పడుతున్నట్లు నీరసించినట్టు కనపడుతుంది. చీడపీడలు వదలగానే రోగం తగ్గిన మనిషి లాగే నవనవలాడుతూ మళ్ళీ ఆ చెట్టు కనపడుతుంది.దయచేసి ప్రకృతి అందాలకు.. పరాకాష్ట అయిన ఈ పృధ్విని వృక్షాలతో నింపేద్దాం.గో సంరక్షణకు ప్రభుత్వాలు ఏ విధమైన చట్టాలు తెచ్చాయో..చెట్టు విషయం లోనూ అవే చట్టాలు తేవాలి.అందుకు కొన్ని ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం మనందరిపై వున్నది.

# దానం నాగేందర్ డర్టీ పాలిటిక్స్

- బీఆర్ఎస్ పార్టీకి పనిచేయకపోతే పథకాలివ్వమని బెదిరింపు
- ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం వివాదాస్పద వ్యాఖ్యలు
- ప్రజలను, లబ్దిదారులను బెదిరిస్తున్న గులాబీ నేత
- ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నా కావాలని వివాదాస్పద వ్యాఖ్యలు



**ఖైరతాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖైరతాబాద్ బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర కలకలం రేగుతోంది. ఎమ్మెల్యే దానం నాగేందర్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు. ఈ మేరకు హైదరాబాద్ కాంగ్రెస్ డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన..

ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా, లబ్ధిదారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంపై ఆయన మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను ఎమ్మెల్యే దానం నాగేందర్ ఉల్లంఘించారని రోహిన్ వెల్లడించారు. ఈ విషయంపై సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ కలగజేసుకోవాలని, దానం అభ్యర్థిత్వంపై వేటు వేయాలని కోరారు. ఇలాంటి రాజకీయ నేతల వల్లే పాలిటిక్స్ పేరు చెబితేనే జనాల్లో వ్యతిరేకత వస్తోందన్నారు.



### ఓట్ల కోసం ఎంతటి నీచానికైనా..

ఓట్ల కోసం దానం ఎంతటి నీచ రాజకీయాలైనా చేస్తారని, పేదల బతుకులను పణంగా పెడతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలు క్లీన్ గా మారాలంటే దానం లాంటి వాళ్లు తప్పుకోవాలన్నారు.

ఈసారి బీఆర్ఎస్ పార్టీ తరఫున దానం నాగేందర్ చిత్తుగా ఓడిపోతారని రోహిన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు భరోసా ఇచ్చే నాయకుడు కావాలని, బెదిరించే నాయకుడు అక్కర్లేదన్నారు. వెంటనే దానంపై ఈసీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఈసీకి, ఈ మేరకు కేసు నమోదు చేయాలని స్థానిక పోలీసులను కోరారు.

# ప్రతిపక్ష పార్టీలకు వర్తించిన ఎలక్షన్ కోడ్ అధికార పార్టీకి వర్తించదా.?

- వాల్ రైటింగ్ ప్రచారాన్ని వెంటనే తొలగించాలి
- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్





**పటాన్ చెరు (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగినప్పటికి పటాన్ చేరు నియోజకవర్గంలో మాత్రం ఇంకా కోడ్ అమల్లోకి రానట్టే ఉందని ప్రతిపక్ష పార్టీలకు వర్తించిన ఎలక్షన్ కోడ్ అధికార పార్టీకి వర్తించట్లేదని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు.పటాన్ చేరు నియోజకవర్గంలో రింగ్ రోడ్డు సమీపంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కి సంబంధించిన వాల్ రైటింగ్ ప్రచారాన్ని ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ ఎన్నికల అధికారులు ఎందుకు తొలగించలేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ రాగానే మిగతా పార్టీల వారికి సంబంధించిన ఫ్లెక్సీ లను యుద్ధ ప్రాతిపదికన తొలగించిన అధికారులు బీ అర్ ఎస్ నాయకుల పై మాత్రం ప్రేమ ఒలకబోస్తున్నారని విమర్శించారు. ఎన్నికల అధికారులు ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగపరంగా జరిగేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# బెన్ను గ్రహశకలంలో నీటి ఆనవాళ్లు-నాసా



**న్యూయార్క్ (ప్రశ్న న్యూస్):** అంతరిక్షం నుంచి భూమిపైకి తీసుకొచ్చిన బెన్ను గ్రహశక లం నమూనాల్లో నీరు, కార్బన్ ఆనవాళ్లు ఉన్నట్టు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ -నాసా వెల్ల డించింది. ఈ గ్రహశకలంలో నీరు, కార్బన్ సమృద్ధిగా ఉన్నట్టు.. అవే భూమి ఏర్పడటా నికి కీలకమ ని నాసా పేర్కొంది. కాగా, ఇటీవల బెన్ను అనే గ్రహశకలం నుంచి రాళ్లు, దుమ్మును అంతరిక్షం నుంచి నాసా తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 2016లో నాసా ఓసిరిస్ రెక్స్ మిషన్ను ప్రయోగిం చగా.. ఆ మిషన్ 2020లో బెన్ను గ్రహశకలం నుంచి నమూనాలను సేకరించింది.

# భారత్-కెనడా విదేశాంగ మంత్రుల రహస్య భేటీ!



వాషింగ్టన్, అక్టోబర్ **(ప్రశ్న న్యూస్):** భారత్– కెనడా మధ్య దౌత్యపరమైన వివాదాలు కొనసాగు తున్న నేపథ్యంలో భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్, కెనడా విదేశాంగమంత్రి మెలానీ అమెరికాలో రహస్యంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు బ్రిటన్ వార్తా పత్రిక ఫినాన్షియల్ టైమ్స్ కథనం ప్రచురించింది. భారత్తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను పరిష్కరించేందుకు, న్యూ ఢిల్లీతో దౌత్యపరమైన సంబంధాలను పునరద్ధరించేందుకు కెనడా ప్రభుత్వం ప్రయత్నిన్నట్లు పేర్కొంది. అయితే ఈ భేటీపై అటు కెనడా కానీ, ఇటు భారత్ కానీ ఏ విధమైన అధికారిక ప్రకటన చేయలేదు. కెనడా దౌత్యవేత్తలు దేశం విడిచి వెళ్లాలంటూ భారత్ గడువు విధించిన నేపథ్యంలో ఇరు దేశాల విదేశాంగ మంత్రులు సమావేశమవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక ఖలిస్తానీ సానూభూతిపరుడు హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత ఏజెన్సీల ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. కెనడా ఆరోపలను భారత్ తీవ్రంగా ఖండించింది. అనంతరం రెండు దేశాల దౌత్యపరమైన సంబంధాల్లో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాలు దౌత్యవేత్తలను బహిష్కరించాయి. కెనడాకు వీసా సేవలను భారత్ నిలిపి వేసింది.

# ఎనిమిది రోజుల్లో 108 మంది మృతి



ముంబయి, **(ప్రశ్న న్యూస్)** : బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్రలోని సర్కార్ దవాఖా నాల్లో నెలకొన్ని అధ్వాన పరిస్థితులు రోగుల ప్రాణాల్ని బలికొంటున్నాయి. నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత 24 గంటల్లో (బుధవారం ఉదయం 8గంటల నాటికి) మరో 11 మంది రోగులు ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ఇక్కడ గత 8 రోజుల్లో మొత్తం మరో 108 మంది రోగులు చనిపోయారు. సెంట్రల్ నాందెడ్లోని శంకర్రావు చవాన్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, దవాఖాన డీన్ శ్యామ్ వాకోడే ఈ మరణాలపై మాట్లాడుతూ దవాఖానలో 24 గంటల్లో సగటు మరణాల రేటు 11కు తగ్గించగలిగామని అన్నారు. దవాఖానలో వైద్య సేవలపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నాందేడ్ దవాఖానలోని 'ఎన్ఐసీయూ'లో కేవలం ముగ్గురు నర్సులతో వైద్య సేవలు అందిస్తున్నారని మాజీ సీఎం అశోక్ చవాన్ తప్పుబట్టారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588